ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 11-07- 2026 | సంపుటి: 17, సంచిక: 98, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో

# రూ.9 వేల కోట్ల జమ

### చివరి విడతగా 1.44 లక్షల మంది రైతులకు రూ.1,009.15 కోట్ల విడుదల



**ఈ-పట్టాదారు పాసుపుస్తకాల జారీకి ముఖ్యమంత్రి శ్రీకారం**

**30 నెలల్లో వ్యవసాయ రంగానికి రూ.1.70 లక్షల కోట్ల వ్యయం**

**వ్యవసాయం దండగ కాదు... పండుగ చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్న సీఎం**

ఖమ్మం, జూలై 10 (ప్రజాకలం) :
రాష్ట్రంలోని రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వానికి నిజమైన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయం దండగ కాదు... పండుగ చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ సభకు వేలాదిగా రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు భరోసా చివరి విడతగా 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,009.15 కోట్లను ముఖ్యమంత్రి బటన్ నొక్కి విడుదల చేశారు. అలాగే రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాల జారీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురు రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రంలోని 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



## నేను ఎవరో పలికిస్తే

# పలికే వ్యక్తిని కాదు

### ఈటల సంచలన వ్యాఖ్యలు

**ఎల్ నినో హెచ్చరికలు ఉన్నా.. ప్రభుత్వం అప్రమత్తం కాలేదు**

**రాజకీయాల ముసుగులో ప్రజల జీవితాలతో ఆడుకోవద్దు**

**ఎవరో ఆడిస్తేనే.. స్క్రిప్ట్ రాసిస్తేనో.. మాట్లాడే వ్యక్తిని కాదు నేను**

**మేము స్వయం ప్రకాశకులం.. ఒకరు ఆడిస్తే ఆడం**

హైదరాబాద్, జూలై 10 (ప్రజాకలం) :
కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నాకు తెలంగాణ ఫస్ట్.. తరువాతే పార్టీ.. ఆ తరువాతే వ్యక్తగతం' అన్నారు. తన మాటలు వ్యవసాయం గురించి అవగాహన ఉన్నవారికి అర్థమవుతాయని తెలిపారు. కాళేశ్వరం నీళ్లు చేవెళ్ల వరకు రావాలన్నది గతంలో కాంగ్రెస్ ఆలోచన అన్నారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## మత్తు రహిత సమాజ

# నిర్మాణమే లక్ష్యం



### – మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**– ధర్మపురిలో 'నషా ముక్త్ భారత్ – మిషన్ పరివర్తన్'లో పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ**

జగిత్యాల ప్రతినిధి జూలై 10 (ప్రజాకలం)
యువత దేశ భవిష్యత్తు అని, వారు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ పరివర్తన్ డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## ప్రజా పాలనలో అన్ని వర్గాల

# ప్రజల అభివృద్ధికి కృషి

**– పశుసంవర్ధక మంత్రి వాకిటి శ్రీహరి**

**– గత పాలకులు ఇబ్రహీంపట్నం చేసింది ఏమీ లేదు:**

**– ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**– మంత్రి వాకిటి శ్రీహరి నిరసన సెగ**

**–ఆందోళన చేపట్టిన మత్స్యశాఖ సంఘ సభ్యులు**

అబ్దుల్లాపూర్ మెట్, జూలై 10 (ప్రజాకలం)
కాంగ్రెస్ ప్రజాపాలనలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని పశు సంవర్ధక శాఖ, మత్స్యకార మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. జాతీయ మత్స రైతుల దినోత్సవం పురస్కరించుకొని.. మండల పరిధి కొహెడలో ఎగుమతి ఆధారిత హోల్ సేల్ చేపల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి అంతర్జాతీయ చేపల మార్కెట్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ విమానాశ్రయానికి అతి చేరువలో మార్కెట్ నిర్మించుకుంటున్నందుకు

తరువాయి 2వ పేజీలో...





ఓటు తొలగించాలంటే

# ఆషామాషీ విషయం కాదు

**డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే ఫామ్ -6 ద్వారా నమోదు చేసుకోవచ్చు**

**ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపి ఇస్తేనే.. డ్రాఫ్ట్ ఓటరు జాబితా**

**ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్**

హైదరాబాద్, జూలై 10 (ప్రజాకలం) :
ఎస్ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి మీట్ ది ప్రెస్ నిర్వహించారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే .. ఫామ్-6 ద్వారా నమోదు చేసుకోవచ్చని సుదర్శన్ రెడ్డి సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

# ట్రంప్ హత్యకు ఇరాన్ స్కెచ్

### మరింత ముదిరిన పశ్చిమాసియా వార్ - ట్రంప్ హత్యకు ఇరాన్ ప్రణాళిక

టెహ్రాన్ : పశ్చిమాసియా యుద్ధం మరింత తీవ్రతరం అవుతోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అమెరికాకు సహకరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. ఖర్గ్ ద్వీపం టార్గెట్ గా అమెరికా సైన్యం దాడులు చేసింది. మరోవైపు ఇరాన్ కు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. యుద్ధం మొదలైతే ఇరాన్ ఖతమేనని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హత్యకు ఇరాన్ ప్రణాళిక చేస్తున్నట్లు ఇజ్రాయెల్ నిఘా వర్గాలు వెల్లడించాయి. ఖమేనీ అంతిమయాత్ర సమయంలో అమెరికాకు ఇజ్రాయెల్ సమాచారం ఇచ్చింది. యుద్ధాన్ని తీవ్రతరం చేస్తుందేమోనని ఆందోళన. కొన్ని వారాలుగా ట్రంప్ హత్య ప్రణాళికలపై యూఎస్ నిఘా సంస్థలకు సమాచారం అందింది. ఖమేనీ అంతిమయాత్రలో ట్రంప్ ను చంపేస్తామంటూ నినాదాలు చేశారు. 2020లో ఇరాన్ సైనికాధికారి ఖాసి సులేమానీ హత్య జరిగింది. ఇరాన్ హిట్ లిస్టులో తానే నంబర్ వన్ లో ఉన్నానని ట్రంప్ ప్రకటించారు. గురువారం తెల్లవారుజామున అమెరికా ఇరాన్‌పై కొత్తగా వైమానిక దాడులు ప్రారంభించగా, దానికి ప్రతిస్పందనగా టెహ్రాన్ అమెరికా మిత్రదేశాలైన మధ్యప్రాచ్య దేశాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ కాల్పుల మార్పిడి మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించడానికి ఉద్దేశించిన మధ్యంతర ఒప్పందానికి ముప్పు తెచ్చింది.




**ట్రంప్ తలపై 100 మిలియన్ డాలర్ల బహుమతి**

అయతొల్లా అలీ ఖమేనీ మరణం పట్ల దేశం సంతాపం తెలుపుతున్న తరుణంలో, ట్రంప్‌ను హత్య చేయాలని డిమాండ్ చేస్తూ ఇరాన్ వాసులు ఒక భారీ బ్యానర్‌ను ఆవిష్కరించారు.

## పదేళ్లు మంత్రిగా ఉండి..

# హరీశ్ రావు ఏం చేశారు?

### మళ్లీ 3 నెలలు ఎందుకు?

**హరీశ్ రావు కట్టిన ప్రాజెక్టే కుంగింది.. దానికి సమాధానం ఏం చెప్తారు?**

**బీఆర్ఎస్ పార్టీకి రూ. 1400 కోట్లు ఎలా వచ్చాయి?**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, జూలై 10 (ప్రజాకలం) :
హరీశ్ రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు, మళ్లీ 3 నెలలు ఎందుకు? హరీశ్ రావు కట్టిన ప్రాజెక్టే కుంగింది.. దానికి ఏం సమాధానం చెప్పారు? అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

తరువాయి 2వ పేజీలో...



## 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో

# రూ.9 వేల కోట్ల జమ

మొదటి పేజీ తరువాయి...

గత ఏడాది కూడా ఇదే తరహాలో తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు జమ చేశామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 30 నెలల కాలంలో రైతు భరోసా కింద రూ.36,135 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో రైతు భరోసా, రుణమాఫీ, పంట బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, ప్రకృతి విపత్తుల నష్టపరిహారం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ అన్ని పథకాల కోసం గత 30 నెలల్లో వ్యవసాయ రంగంపై మొత్తం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అంటే ప్రతి నెలా సగటున రూ.5,500 కోట్లకు పైగా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని పేర్కొన్నారు. “ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండవని పెద్దలు చెప్పారు. రైతు నవ్వితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే మా ప్రభుత్వ లక్ష్యం” అని ముఖ్యమంత్రి అన్నారు. రైతును రాజుగా చూడాలన్న ఆలోచనతోనే వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం భారీ అప్పుల భారం మధ్య బాధ్యతలు చేపట్టిందని, అప్పులు రూ.8.11 లక్షల కోట్లకు చేరినా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఎక్కడా ఆపలేదని సీఎం పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అమలైన ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగిస్తూ, అదనంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు రైతు భరోసాను ఎకరాకు రూ.12 వేల వరకు పెంచామని వివరించారు. గత 30 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల విలువైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు కల్పించిందని తెలిపారు.

అలాగే మొక్కజొన్న రైతుల కోసం రూ.3,504 కోట్లను విడుదల చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయానికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయంతో పాటు పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సీఎం వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు, బ్యాంకుల ద్వారా రూ.60 వేల కోట్ల రుణాల కల్పన వంటి అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు పండుగ కానుకగా ఇందిరమ్మ చీరలు అందిస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 67,717 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలోని మంత్రులంతా రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తున్నారని, రాష్ట్రంలో ఏ వర్గానికీ అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, మహిళలు, రైతులు, విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికలు 2029 మే లేదా జూన్‌లో జరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి అంచనా వ్యక్తం చేశారు. అప్పటికి జనాభా పెరుగుదల నేపథ్యంలో రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు, శాసనసభ స్థానాలు 119 నుంచి 182కు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజ

# నిర్మాణమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

డ్రగ్స్ దందాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని చెప్పారు. “ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది” అనే నిర్లక్ష్య ధోరణి జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్లలో వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సంకోచం లేకుండా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల వ్యక్తి మాత్రమే కాదు కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పోస్టర్లు, సందేశాలను ప్రదర్శించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేశ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు తొలగించాలంటే ఆషామాషీ విషయం కాదు

మొదటి పేజీ తరువాయి...

ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగంగా ఎస్ఐఆర్ చేపడుతున్నామని పేర్కొన్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ జరుగుతోందన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలు అందిస్తున్నామని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ప్రతి వ్యక్తి కి రెండు ఎన్యూమరేషన్ పత్రాలు ఇస్తామని సూచించారు. రెండూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపి.. ఒకటి బీఎల్వోకు ఇవ్వాలని, రెండో ఎన్యూమరేషన్ పత్రాన్ని ప్రజల దగ్గరే ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపి ఇస్తేనే.. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఉంటుందని వెల్లడించారు. ఒక వేళ ఎన్యూమరేషన్ పత్రం ఇవ్వలేకపోతే ఫామ్ -6 ఇవ్వాలన్నారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే.. ఫామ్ -6 ద్వారా నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈసీ వెబ్ సైట్ లో ఆన్ లైన్ లోనూ ఎన్యూమరేషన్ పత్రాలు నింపవచ్చని సూచించారు. ఓటును కావాలనే తొలగించరు.. అలా తొలగించాలంటే ఆషామాషీ విషయం కాదని పేర్కొన్నారు. ఓటు తొలగించే ముందు.. సంబంధించిన ఓటరకు సమాచారం ఇచ్చే తీసెయ్యాయని సూచించారు.

## పేదలకు ఒక న్యాయం.. ఉన్నవారికి మరో న్యాయమా?

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటి చూపు సమస్య ఏమైనా ఉందా?

హైదరాబాద్: ఒవైసీ కళాశాల చెరువులో లైదని నమ్మించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందిరికీ కనిపిస్తున్న అక్రమ నిర్మాణాలను హైడ్రా చూడలేకపోతుందని బండిసంజయ్ విమర్శించారు.






కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటి చూపు సమస్య ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు, కాంగ్రెస్ రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఎఫ్ టీఎల్ మారుతోందన్నారు. పేదలకు ఒక న్యాయం.. ప్రభుత్వానికి దగ్గరగా ఉన్నవారికి మరో న్యాయామా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులు, ఎఫ్ టీఎల్ విషయంలో ప్రభుత్వం ద్వందవైఖరి వీడాలని హెచ్చరించారు. “ఒవైసీ కాలేజీ ఒక సరస్సు ఒడ్డున ఉందని ప్రపంచమంతా చూడగలుగుతోంది, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అలా కాదని నటిస్తూనే ఉంది. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయగలరు కానీ, అందరికీ స్పష్టంగా కనిపిస్తున్న ఒక ఆక్రమణను మాత్రం ఎందుకో గమనించడం లేదు. ఇకనైనా వాళ్లు కంటిచూపు పరీక్షించుకోవాలి. ప్రతి బీజేపీ కార్యకర్త కాంగ్రెస్ నాయకుల కోసం ఉచిత కంటిపరీక్ష శిబిరాలను నిర్వహించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలా చేసిన తర్వాత కూడా వాళ్లకు ఆ సరస్సు కనిపించకపోతే, సమస్య వాళ్ల కంటిచూపు కాదు. అది వాళ్ల రాజకీయాలే. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలని నిర్ణయించుకున్నా, ఎఫ్‌టిఎల్ రేఖ అద్భుతంగా తన మిత్రులకు అనుకూలంగా మారుతున్నట్లు కనిపిస్తోంది.” అని బండి సంజయ్ ఎక్స్ లో పేర్కొన్నారు.

## ప్రజా పాలనలో అన్ని వర్గాల

# ప్రజల అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి...

చాలా ఆనందంగా ఉందని అన్నారు. మార్కెట్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. మార్కెట్ నిర్మాణం కోసం రూ. 50 కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా మరో 50 కోట్లు అదనంగా కేటాయిస్తూ త్వరగా మార్కెట్ పూర్తిచేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపాధి దొరుకుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. మార్కెట్ లో ప్రతిరోజు 10 టన్నుల చాపల ఉత్పత్తి అవుతాయన్నారు. ఒక ముదిరాజు బిడ్డగా ముదిరాజుల అభివృద్ధి కోసం సహాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

**10 ఏళ్లలో నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు**

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని గత పాలకులు చేసింది శూన్యమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నియోజకవర్గానికి అంతర్జాతీయ మార్కెట్లతో కోహెడ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణానికి రూ. 2300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత పాలకులు ప్రభుత్వ భూములను కొల్లగొట్టి కబ్జాలు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు ఉంటే ప్రభుత్వంతోనే ఉండాలి.. లేక ప్రజల అభివృద్ధి కోసం అన్న కేటాయించాలి తప్ప.. బడా బాబులకు దారా దత్తం చేయొద్దని సూచించారు. కొ హెడ 13 ఎకరాలు.. రూ. 200 విలువచేసే భూమిని అంతర్జాతీయ చేపల మార్కెట్ కు కేటాయించినట్లు తెలిపారు. ఇదే ప్రాంతంలో 50 ఎకరాలలో పేదల ఇండ్ల ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటాను అన్నారు. 10 ఏండ్ల లో గత పాలకులు చేసింది ఏమి లేదు గాని.. దోచుకున్నదే ఎక్కువ నాని అన్నారు. గత పాలకులు గుంజుకున్నా ప్రభుత్వ భూములను.. మేము లాక్కుని పేదలకు పంచుతామని అన్నారు.

ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో చేప పిల్లలు పెంపకం పేరుతో... మట్టిని అమ్ముకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మత్స్యశాఖ ఎండి నిఖిల, రంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిపిఆర్ఓ బాలేశ్వరి, గడ్డి గన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, సింగారం సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తహసిల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పండుగల రాజు, పసుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి వాకిటి శ్రీహరి కి నిరసన సెగ...**తెలంగాణ మత్స్యకారుల సంఘం నాయకుల ఆందోళన చేప రొయ్య పిల్లల కొనుగోలు కోసం మత్స్య సొసైటీ ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ ప్రతి మత్స్యకారుల సొసైటీకి అర్హులైన మత్యకారులందరికి టూ వీలర్ మరియు ఫోర్ వీలర్ వెహికల్స్ 90% సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్. ఆందోళన కారులను అరెస్ట్ చేసిన పోలీసులు.

# నేను ఎవరో పలికిస్తే పలికే వ్యక్తిని కాదు

మొదటి పేజీ తరువాయి...

**కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు**

కాళేశ్వరంలో కాంట్రాక్టులు, కమీషన్ల గురించి తాను మాట్లాడటం లేదన్న ఈటల ప్రాజెక్ట్ కట్టడమే తప్పు అనే విషయం గురించి నేను మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. కాళేశ్వరం అంశంలో తనపై రకరకాలుగా మాట్లాడారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. చిల్లర మాటలకు స్పందించాల్సిన అవసరం తనకు లేదని వివరించారు. రాజకీయాల ముసుగులో ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. ఎవరో ఆడిస్తేనే.. స్క్రిప్ట్ రాసిస్తేనో.. మాట్లాడే వ్యక్తిని తాను కాదన్నారు. మేము స్వయం ప్రకాశకులం.. ఒకరు ఆడించినట్లు ఆడే వ్యక్తలం కాదన్నారు.

**ఎస్ఆర్ఎస్పీ వచ్చాకే.. మా జిల్లాలో వ్యవసాయం పెరిగింది**

బీజేపీ ప్రాథమిక హక్కుగా కాళేశ్వరం అంశాన్ని తీసుకున్నామని తెలిపారు. ప్రాజెక్టులు, జల వివక్షపై ఉమ్మడి రాష్ట్రంలో కూడా పోరాడిన వ్యక్తినన్నారు. కాకతీయుల చెరువుల కింద వ్యవసాయం చేసుకున్న వాళ్లం మేము అన్న ఈటల రాజేందర్ ఎస్ఆర్ఎస్పీ వచ్చాకే.. మా జిల్లాలో వ్యవసాయం పెరిగిందని వెల్లడించారు. కాళేశ్వరం కంటే ముందే.. ఇక్కడ జలయజ్ఞం జరిగిందని తెలిపారు. జలయజ్ఞంలో భాగంగా ఆనాడు వైఎస్ఆర్ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టారని వివరించారు. ఎంఎండీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టిందని ఈటల వెల్లడించారు. ఎస్ఆర్ఎస్పీ గురించి అవగాహన ఉన్న వాళ్లకు అన్ని తెలుస్తాయన్నారు. ఎల్ నినో హెచ్చరికలు ఉన్నా.. ప్రభుత్వం అప్రమత్తం కాలేదని మండిపడ్డారు. ఇవాళ నీళ్లు ఇవ్వాలని నే ను కేసీఆర్ ను ఆడగను అని ఈటల తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న సీఎంనే అడుగుతానన్నారు. అన్నారం, సుందిళ్ల వినియోగం గురించి విశ్రాంత ఇంజినీర్లతో చర్చించాలని ప్రభుత్వానికి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తే ప్రజలు హర్షించరని చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే ఒక్క మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ మాత్రమే కాదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## పదేళ్లు మంత్రిగా ఉండి..

# హరీశ్ రావు ఏం చేశారు?

మొదటి పేజీ తరువాయి...

హరీశ్ రావు కాంగ్రెస్ లోకి వస్తానంటే మా కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిధులపై టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణల్లో నిజం ఉందని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. ఒక ప్రాంతీయ పార్టీకి రూ. 1400 కోట్లు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు.

**కొండా సురేఖ, కడియం మధ్య వివాదాన్ని పరిష్కరిస్తాం**

మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శ్రీహరి మధ్య వివాదాన్ని పరిష్కరిస్తామని సూచించారు.

తుంగతుర్తి నియోజకవర్గం వివాదాన్ని పరిష్కరిస్తామన్నారు.

ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని మహేశ్ గౌడ్ వెల్లడించారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్ కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించామని పేర్కొన్నారు. అందరితో చర్చించి, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

## గబ్బు కొడుతున్న రోడ్డు బాధ్యులు ఎవరు...?

### - చెత్తాచెదారం దుర్వాసనతో ప్రజల అవస్థలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జులై 10:(ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీలో వీధులు పారిశుద్ధ్య సమస్యలకు నిలయంగా మారాయి. విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పేరుకుపోయిన చెత్తాచెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెత్తకుప్పలు పేరుకుపోయి ఉండడంతో దుర్వాసన విజృంభిస్తోంది. ఈ దారి గుండా నడిచి వెళ్లాలంటే కంపును పీల్చాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధుల సీజన్ ప్రారంభం కావడంతో పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాల్సిన పంచాయతీ పారిశుద్ధ్య విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. వర్షాలు కురవడంతో చెత్తలో నీరు చేరి మరింత దుర్వాసన వస్తోందని, చుట్టుపక్కల ప్రజలు ముక్కులు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇలా చెత్త పేరుకుపోయి వ్యాధులు వస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అనుకొని ఉన్న చుంచుపల్లి మండలం విద్యానగర్ లో ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

### - విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్



జూలై 10. మెదక్ జిల్లా. పెద్ద శంకరంపేట్. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం శంకరంపేట మండల పరిధిలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన నిర్వహించి విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బసవరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు, హాస్టల్లో సమస్యలు, స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టి అనుమతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాలని కాళీ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన మరింత ఉధృతం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తరుణ్, నిఖిల్, వేణు, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ మండలంలో విషాదం: కరెంట్ షాక్ తో రైతు మృతి



ప్రజా కలం జూలై 10 (గద్వాల ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామంలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలం వద్ద కరెంట్ షాక్‌కు గురై కురువ ఈశ్వరయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పొలం వద్ద పనుల్లో ఉన్న సమయంలో ఈశ్వరయ్య ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ రాష్ట్ర కమిటీలో అలవాల శ్రీధర్‌కు కీలక బాధ్యతలు

### మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్‌గా నియామకం

మరిపెడ ప్రజా కలం న్యూస్ మహబూబాబాద్: భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ (ధార్మిక) సెల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున మహబూబాబాద్ జిల్లాకు జిల్లా కో-కన్వీనర్‌గా అలవాల శ్రీధర్‌ను నియమించారు. రాష్ట్ర కమిటీ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం అలవాల శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఎండోమెంట్ సెల్ నియమ నిబంధనలకు అనుగుణంగా నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆకాంక్షించింది. పార్టీలోని సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులైన కార్యకర్తలను గౌరవిస్తూ, ఇతర కమిటీలు, మోర్చాలు, సెల్‌లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ చేపట్టే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించింది. అలాగే మహబూబాబాద్ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని, అన్ని వర్గాల ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను చేరవేసి పార్టీ విస్తరణకు కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం ఆకాంక్షించింది. ఈ బాధ్యతలను తనపై ఉంచిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి అలవాల శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ఎండోమెంట్ (ధార్మిక) సెల్‌ను జిల్లాలో మరింత బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



# 3వ వార్డులో విజయవంతంగా
# ఎస్ఐఆర్ దరఖాస్తుల నమోదు

**– హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి 300 మందికి పైగా దరఖాస్తులు పూర్తి చేసిన కాంగ్రెస్ నాయకులు**

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 10 (ప్రజాకలం) : మెట్‌పల్లి పట్టణంలోని 3వ





వార్డులో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) దరఖాస్తుల నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైసోద్దీన్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దరఖాస్తుల నమోదు సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన 3వ వార్డు కాంగ్రెస్ నాయకుడు బర్ల సూరి తన మిత్రబృందంతో కలిసి ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా సేవలందిస్తూ, సుమారు 300 మందికి పైగా ఓటర్ల ఎస్ఐఆర్ దరఖాస్తులను పూర్తి చేయడంలో సహకరించారు. ప్రజలకు అండగా నిలిచి స్వచ్ఛందంగా సేవలందించిన బర్ల సూరి, ఆయన మిత్రబృందాన్ని 3వ వార్డు ప్రజలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**– భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలన**

**– అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన**




జగిత్యాల ప్రతినిధి జూలై 10 (ప్రజాకలం) : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం దరూర్ క్యాంప్‌లోని ఈవీఎంల భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములోని ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతినెలా ఈవీఎం గోదామును తనిఖీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కొనసాగించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జగిత్యాల ఆర్‌డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ (ఎంఆర్వో) రామ్మోహన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ పదవి బీసీలకు అవకాశం ఇవ్వాలి

**– బీసీ సంఘాల పక్షాన దొగ్గలి శ్రీధర్ డిమాండ్**

ధర్మపురి, జులై 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఈసారి బీసీలకే అవకాశం ఇవ్వాలని బీసీ సంక్షేమ యువజన సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్, మాదాసు సంజీవ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామని అని చెప్పిన ప్రభుత్వం కరీంనగర్



కు ప్రతిష్టాత్మ అయిన సుడా చైర్మన్ గా బీసీలకు అవకాశం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేశారు కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జిగా బీసీలకు అవకాశం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేసిన అధిష్టానం అగ్రవర్ణాల వారికే కేటాయించింది 52 శాతం ఉన్న బీసీలకు కరీంనగర్ లోని అన్ని రాజకీయ పార్టీలు గత ఎన్నికలలో టికెట్లు కేటాయించగా ఇక్కడి నుండి బీసీఏ ఎమ్మెల్యేగా విజయం సాధించారు నాలుగు పర్యా యాలుగా ఎమ్మెల్యేగా బీసీ గెలుపొందారు బీసీల లో రాజకీయ చైతన్యం కరీంనగర్ నియోజకవర్గం లో బాగా ఉంది కావున సుడా చైర్మన్ గా బీసీ లనే నియ మించాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేశారు.

## పుట్టింట్లో వివాహిత ఆత్మహత్య

పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబపరమైన మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్తాపానికి గురైన భూపల్లి లావణ్య (34) అనే



వివాహిత తన తల్లి గారి నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. లావణ్యకు 2015లో చొప్పదండి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన నిమ్మ తిరుపతితో వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు,ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని నెలలుగా భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ వివాదాలు,మనస్పర్థల కారణంగా లావణ్య తీవ్ర మనోవేదనకు గురవుతూ వచ్చారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసింది. దీంతో వారి కుటుంబంలో విషాదం అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఇరు కుటుంబాల వారు పరస్పరం చర్చించుకుని, పెద్దల సమక్షంలో ఒక అవగాహనకు రావడంతో వివాదం సద్దుమణిగినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి**

**– జ్వర సర్వేపై డిప్యూటీ డీఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి తనిఖీ**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 10 (ప్రజా కలం)

సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని సాయిరాం కాలనీలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాలు, ఇంటింటి జ్వర సర్వేను డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఎం. జైపాల్ రెడ్డి, ఎన్‌వీబీడీసీపీ ప్రోగ్రామ్ అధికారి అర్చనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న జ్వర సర్వేను పరిశీలించి, కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాల నమోదు, జ్వర లక్షణాలు ఉన్న వారి గుర్తింపు, అవసరమైన పరీక్షలు, చికిత్స కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తున్న విధానాన్ని సమీక్షించారు. డ్రై డే కార్యక్రమాలను పరిశీలిస్తూ ఇళ్ల పరిసరాలు, కూలర్లు, నీటి ట్యాంకులు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, వాడని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించి దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతో పాటు వైరల్ జ్వరాలు అధికమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పీవో అర్చనా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ప్రతి జ్వర కేసును సకాలంలో గుర్తించి నమోదు చేయాలని, అనుమానిత డెంగ్యూ, మలేరియా లక్షణాలు ఉన్న వారిని వెంటనే పరీక్షలకు పంపించాలని ఆదేశించారు. ప్రజలకు దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో వైద్యాధికారి వొంటెల వాణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ
# 100 శాతం పూర్తి చేయాలి

**– డాక్టర్ పవన్ కుమార్ శర్మ – జిల్లా కలెక్టర్లతో భారత ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ డిజిటలైజేషన్ వేగవంతంపై ఆదేశాలు**




జగిత్యాల్ ప్రతినిధి జులై 10 (ప్రజాకలం)

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ సెక్రటరీ డాక్టర్ పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యూమరేషన్ ఫారాలే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తైన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంపిణీ చేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తిరిగి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒక్క ఫారం కూడా డిజిటలైజ్ చేయని బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి పురోగతిని సమీక్షించాలని కలెక్టర్లకు సూచించారు. పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు, అధికారులు, వాలంటీర్ల ద్వారా సహకారం అందించాలని చెప్పారు. అలాగే 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేసి, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నిబంధనల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో మెరుగైన పురోగతి సాధించిన నల్గొండ జిల్లా కలెక్టర్‌ను అభినందిస్తూ, అదే స్ఫూర్తితో అన్ని జిల్లాలు పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తైందన్నారు. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఫారాల పంపిణీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని, బీఎల్‌వోల వారీగా ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షిస్తూ పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహరావు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వానికి క్రీడలే మార్గం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ – జగిత్యాల జిల్లా పోలీసు వార్షిక క్రీడలు ఘనంగా ప్రారంభం**







జగిత్యాల ప్రతినిధి జూలై 10:(ప్రజా కలం)

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ వార్షిక జిల్లా పోలీసు క్రీడలు శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు కొనసాగే ఈ క్రీడోత్సవాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించి స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్పీ తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉల్లాసాన్ని కలిగించేందుకు ప్రతి సంవత్సరం ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పరేడ్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్పోర్ట్స్ జెండాను ఎగురవేసి, బెలూన్లను గాలిలోకి వదిలి క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు నిష్పక్షపాతంగా, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు.

ఉద్యోగుల మధ్య సఖ్యత, జట్టు భావన పెంపొందించడంలో ఇలాంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం ఎస్పీ స్వయంగా రన్నింగ్, వాలీబాల్, క్రికెట్‌లో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ రెండు రోజుల క్రీడల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, క్యారమ్, చెస్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, సుధాకర్, కరుణాకర్, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సైదులు, వేణు, ఎస్ఐలు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఓటర్ల జాబితా సవరణ

**– ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ కమల్**



పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను అధికారులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమంలో భాగంగా,3వ వార్డులో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3వ వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్, 26 మంది బూత్ స్థాయి అధికారులతో కలిసి ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నారు. ఓటర్ల జాబితాలో కొత్త పేర్ల నమోదు,చిరునామా మార్పులు,ఇతర సవరణలు మరియు తొలగింపుల ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రత్యేక నమోదు ప్రక్రియలో భాగంగా,ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించడానికి జూలై 24 గడువుగా నిర్ణయించారు. ఈ గడువులోపు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తు ఫారమ్‌లను నింపడంలో సిబ్బంది ప్రజలకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కమల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026లో భాగంగా చేపట్టిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని, బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. వార్డులోని ప్రజలందరూ జూలై 24 లోపు తమ దరఖాస్తులను పూర్తి చేసి,ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

### ఆసుపత్రి నిర్మాణం పై రాజకీయ లబ్ధి పొందడానికే
# సుంకె రవిశంకర్ ఆరోపణలు

**– మున్సిపల్ చైర్మెన్ వడ్లూరి సరిత శ్రీనివాస్**



చొప్పదండి జూలై 10 ప్రజా కలం ప్రతినిధి

చొప్పదండి మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు వడ్లూరి సరిత శ్రీనివాస్ ,మానస విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రాజకీయ లబ్ధి పొందడడానికే డ్రామాలు చేస్తున్నారని 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మంజూరు పేపర్లు తప్ప అభివృద్ధి పనులు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అన్ని పనులు అభివృద్ధి పథంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు .ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో రూ.37.50 కోట్ల నిధులతో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన ఎలక్ట్రికల్ వైరింగ్, ఫర్నీచర్ పనులు కూడా పూర్తి చేసి ఇంకో రెండు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 24 గంటలు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారని వారి కృషితోనే చొప్పదండిలో ఆరోగ్య, విద్య, రైతు సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేక గత ప్రభుత్వ పాలకులు కుట్రపూరితమైన, భయంతో కూడిన మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారంలోకి రాలేమనే భయంతోనే ఇలాంటి మాటలు మాటాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి కుట్రలను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు. గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిటో ప్రజలకు తెలుసన్నారు. ఇప్పుడు మాత్రం ఫోటోలకు పోజులు ఇచ్చి క్రెడిట్ కొట్టేయాలని చూడటం సిగ్గు చేటనీ పదేళ్లలో వాళ్ళు చేసిన పనులు సున్నా అని మా ప్రభుత్వం రెండేళ్లలో 90 శాతం పనులు పూర్తి చేసి రెండు నెలలో అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, గుర్రం సుజిత్ రెడ్డి,గుర్రం రాజేందర్ రెడ్డి,పిట్టల వెంకటేశం,కనుమల్ల రాజశేఖర్, ముద్దం తిరుపతి గౌడ్, వడ్లూరీ శ్యామ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### అత్యాచార కేసులో నిందితుడికి
# 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

జగిత్యాల ప్రతినిధి జులై 10 (ప్రజాకలం) వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు గంగుల సనత్ కుమార్ కు జగిత్యాల 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. పోలీసుల వివరాల ప్రకారం, 2024 ఆగస్టులో వెల్గటూర్ మండలానికి చెందిన ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఘటనపై అప్పటి ఎస్ఐ ఉమాసాగర్ కేసు నమోదు చేశారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహ రెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితుడిపై పటిష్టమైన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది బిట్ల నర్సయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించగా, బరోసా సిబ్బంది బాధితురాలికి న్యాయ సహాయం అందించారు. కోర్టు అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, కేసులోని సాక్ష్యాధారాలను పరిశీలించిన 1వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జి. సునీత రవీంద్ర రెడ్డి నిందితుడిని దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, లైంగిక దాడులు లేదా ఇతర అన్యాయాలపై భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రభుత్వ న్యాయవాది బిట్ల నర్సయ్య, దర్యాప్తు అధికారి ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహ రెడ్డి, అప్పటి ఎస్ఐ ఉమాసాగర్, సీఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ శ్రీధర్, సీఎంఎస్ కానిస్టేబుళ్లు రాజు, కిరణ్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజా కలం

శనివారం, జూలై 11, 2026

## వయనాడ్‌కు ఈ పరిస్థితి ఎందుకు?

కేరళలో ప్రకృతి ప్రకోపానికి శవాల దిబ్బగా మారిన ప్రాంతాల్లో.. అన్వేషణ, సహాయక చర్యలు యుద్ధప్రాతిపదినక కొనసాగు తున్నాయి. బురద, శిథిలాల నుంచి భారీగా మృతదేహాలు బయటపడుతున్నాయి.: వయనాడ్ పశ్చిమ కనుమల అత్యంత సున్నితమైన పర్యావరణ వ్యవస్థలో ఉంది. ఇక్కడి శిలలు ప్రీకాంబ్రియన్ యుగం నాటి గ్నైస్, స్కిస్ట్ రకానికి చెందినవి, ఇవి చాలా పెళుసుగా ఉంటాయి. ఈ శిలలలో సహజ పగుళ్లు ఉంటాయి, ఇవి వర్షపు నీరు పడ్డ తర్వాత బలహీనమవుతాయి. 2024 కొండచరియ విపత్తుకు ముందు 48 గంటల్లో, 572.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది, ఇది ఐఎండి అంచనా కంటే 200 శాతం ఎక్కువ. వయనాడ్‌లోని వైతిరి తాలూకాను పశ్చిమ కనుమల పర్యావరణవేత్తల ప్యానెల్ పర్యావరణ సున్నిత జోన్-1గా ప్రకటించినప్పటికీ, అభివృద్ధి పనులు ఆగకుండా కొనసాగాయి. హెచ్చరికలను పట్టించుకోలేదు: 2011లో, మాధవ్ గాడ్గిల్ కమిటీ పశ్చిమ కనుమలలోని సున్నితమైన ప్రాంతాల్లో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మైనింగ్‌పై తాత్కాలిక నిషేధాన్ని సిఫార్సు చేసింది. కేరళ ప్రభుత్వం ఆ నివేదికను పక్కన పెట్టింది. 2024 కొండచరియ విపత్తుకు 16 గంటల ముందు హ్యూమ్ సెంటర్ ఫర్ ఎకాలజీ ఒక హెచ్చరిక జారీ చేసింది, కానీ అది అధికారిక వ్యవస్థలో భాగం కానందున జిల్లా యంత్రాంగం దానిని విస్మరించింది. కేంద్ర ప్రభుత్వం కూడా జూలై 23, 24, 25, 26 తేదీలలో భారీ వర్షాలు, కొండచరియ విపత్తుల గురించి హెచ్చరికలు జారీ చేసింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సీరియస్‌గా తీసుకోలేదు. అభివృద్ధి పరుగులో పర్యావరణ నిర్లక్ష్యం: గత కొన్నేళ్లుగా వయనాడ్‌లో రిసార్ట్‌లు, రోడ్లు, పర్యాటక సౌకర్యాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. చెట్ల స్థానంలో కాంక్రీట్ కట్టడాలు వచ్చాయి. వర్షపు నీటి తీసుకునే భూమి తగ్గిపోయింది, అస్థిరమైన వాలులపై ఒత్తిడి పెరిగింది. సెప్టెంబర్ 2025 నాటి నివేదిక ప్రకారం, "వయనాడ్ కొండచరియ విపత్తు ప్రకృతి చర్య కాదు, అది మానవుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం ప్రత్యక్ష ఫలితం." అని తేలింది. శిథిలాల కింద ప్రాణాలతో ఉన్నవారికోసం..రెస్క్యూ బృందాలు గాలిస్తున్నాయి. మరోవైపు ఈ జల ప్రళయానికి.. మానవుడి అత్యాశ, ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమంటున్నారు..పర్యావరణ వేత్తలు. కేరళలో విరిగిపడుతున్న కొండచరియలు.. ఊళ్లకు ఊళ్లనే నాశనం చేశాయి. వాయనాడ్‌లో ఇటీవల సంభవించిన ఘటనలో 295 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా..అనేక మంది ఆ శిథిలాల కిందే చిక్కుకుపోయారు. కనీవినీ ఎరుగని ఈ విపత్తుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ విడుదల చేసింది. అక్కడ సంభవించిన విలయాన్ని 3డీ రూపంలో చూపించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 86వేల చదరపు మీటర్ల భూభాగం జారిపడిపోయినట్లు ఇస్రో అంచనా వేసింది. సముద్రమట్టానికి 1,550 మీటర్ల ఎత్తులో ఈ కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని గుర్తించింది. వాయనాడ్‌లో చోటుచేసుకున్న భారీ వినాశనాన్ని అంచనా వేసేందుకు..కార్టోశాట్-3 శాటిలైట్‌తో పాటు ఆ ప్రాంతంలో అంతరిక్షం నుంచి తీసిన 3డీ చిత్రాలను ఇస్రో విశ్లేషించింది. గతంలోనూ అదే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడిన విషయాన్ని ఈ చిత్రాల్లో వివరించింది. కేరళలో గత రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు వాయనాడ్ ప్రాంతం మొత్తం తడిగా మారిపోయిందని నిపుణులు చెబుతున్నారు.వాయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామాలను నేలమట్టం చేసిన ఘటనలో..మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటంతో మండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు నామరూపాల్లేకుండా ధ్వంసమైపోయాయి. ముండక్కైలో 150 వరకు ఇళ్లు ఉండగా.. వాటిల్లో 65 పూర్తిస్థాయిలో నేలమట్టమయ్యాయి. శిథిలాలను తొలగిస్తే గానీ లోపల ఎంత మంది ఉన్నారనేది తెలియదని సహాయక బృందాలు చెబుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యుద్ధప్రాతిపదికన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన భారత సైన్యం దాదాపు వెయ్యిమందికిపైగా స్థానికులను సురక్షితంగా కాపాడింది. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల నుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందాలు తాత్కాలిక వంతెనలను నిర్మించారు. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటి ద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని.. బెయిలీ వంతెనలంటారు.వాయనాడ్‌లోని బాధిత ప్రాంతాల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పర్యటించారు. కొండచరియలు విరిగిపడ్డ చురాల్‌మాల ప్రాంతాన్ని పరిశీలించారు. సహాయక చర్యలపై ఆరాతీశారు. రాహుల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ ఎంపీ , నేతలు కూడా కొండచరియలు విరిగిపడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాహుల్‌గాంధీ. కేంద్రం కూడా కేరళకు అండగా ఉండాలన్నారు. సహాయక శిబిరాల్లో ఉన్న వరదబాధితులను కూడా కలిశారు..రాహుల్ , ప్రియాంక. అటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వయనాడ్ వెళ్లి విపత్తు పరిస్థితిపై సమీక్షించారు.మరోవైపు మానవ చర్యల వల్లే కేరళలో తరచూ ఇలాంటి ప్రకృతి విపత్తులు జరుగుతున్నాయంటున్నారు..పర్యావరణ వేత్తలు. కేరళకు పశ్చిమాన అరేబియా సముద్రంతో పాటు తూర్పున విస్తారమైన పశ్చిమ కనుమలు.. విస్తరించి ఉన్నాయి. వీటిని ఆస్వాదించేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తుంటారు. దాంతో ఎకో టూరిజం పేరుతో హోటళ్లు, రిసార్టుల నిర్మాణం భారీగా జరుగుతోంది. ఇందుకోసం అడవులను కూడా విచ్చలవిడిగా నరికేస్తున్నారు. పర్యావరణపరంగా అత్యంత సున్నిత ప్రాంతమైన పశ్చిమ కనుమలు ఈ పరిణామాలతో తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. 2017, 2018, 2019ల్లో వరుసగా తుఫాన్లు, వరదలు కేరళను ముంచెత్తాయి. ఇప్పుడు వాయనాడ్ విధ్వంసం..కోలుకోలేని దెబ్బతీసింది.కేరళలోని వాయనాడ్, ఇడుక్కి జిల్లాల్లో కొండ ప్రాంతాలపై ఇటీవల నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడమే పెను సమస్యగా పరిణమించింది. వేసవిలో తీవ్రమైన ఎండలు, వర్షాకాలంలో మితిమీరిన వానలు పరిపాటిగా మారాయి. దాంతో కొండచరియలు విరిగిపడే ముప్పు నానాటికీ పెరుగుతోంది. బాగా ఎండిన నేలల్లో వాననీరు తక్కువగా ఇంకుతుంది. కొండల పైభాగంలో రాతి శిఖరాలను ఆవరించి ఉండే మట్టి పొరలు వదులుగా ఉంటాయి. భారీ వర్షాలకు తడిసి, వరద ఉధృతికి కొట్టుకుపోతాయి. తాజా విలయమే ఇందుకు ఉదాహరణ. గత ఏడేళ్లలో దేశవ్యాప్తంగా అత్యంత ఎక్కువ సంఖ్యలో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు నమోదైంది కేరళలోనే. దేశవ్యాప్తంగా 3 వేల 782 ఘటనలు జరిగితే..వాటిలో కేరళలోనే 2 వేల 239 ఘటనలు జరిగాయి. పర్యావరణ విధ్వంసంపై కేరళ ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే..వయనాడ్ ఘటనలు నిత్యకృత్యంగా మారుతాయని హెచ్చరిస్తున్నారు..పర్యావరణ వేత్తలు.

# ఎన్యూమరేషన్ ప్రక్రియలో అలసత్వం తగదు

**జూలై 24 నాటికి వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాల్సిందే - ఎస్ఐఆర్ కార్యక్రమానికి కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**- భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ - ఎస్ఐఆర్ పురోగతిపై ఈసీ వీడియో కాన్ఫరెన్స్**



పెద్దపల్లి,జూలై10: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్.పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షించారు.హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా,పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు.ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఇకపై ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మేడ్చల్,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి చాలా తక్కువగా ఉందని పేర్కొంటూ,ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట వాలంటీర్ల సహకారం వినియోగించుకోవాలని సూచించారు. పంపిణీ చేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తిరిగి ఓటర్ల నుంచి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని తెలిపారు.అనేక మంది బీఎల్‌వోలు ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయలేదని,అలాంటి బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పనితీరును మెరుగుపర్చాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇతర కార్యక్రమాల కంటే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి వారి పురోగతిని తెలుసుకోవాలని,దీంతో పనిలో వేగం పెరుగుతుందని అన్నారు.పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు,వాలంటీర్ల ద్వారా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కొన్ని జిల్లాలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో మంచి పురోగతి సాధిస్తున్నాయని,నల్గొండ జిల్లా కలెక్టర్ పనితీరును అభినందించారు.ఇదే స్ఫూర్తితో అన్ని జిల్లాలు లక్ష్య సాధనలో ముందుండాలని ఆకాంక్షించారు.

**ఎన్యూమరేషన్ ప్రక్రియలో వేగం పెంచండి -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి,సంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ శాతం తక్కువగా నమోదవుతోందని పేర్కొన్న ఆయన,తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.బీఎల్‌వోల వారీగా సమీక్షలు నిర్వహించాలని, ఎన్నికల నమోదు అధికారులు సూపర్‌వైజర్లు,బీఎల్‌వోల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ,సేకరణ,డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డిజిటలైజేషన్‌లో వెనుకబడిన బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బంది సహకారం అందించి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య,సురేష్,ఎలక్షన్ డీటీ ధీరజ్,తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని సేవా యజ్ఞంగా మార్చిన టీఎన్‌జీఓస్

**- ఘనంగా టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు**



పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు బొంకూరి శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని,ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు.కేవలం శుభాకాంక్షలకు పరిమితం కాకుండా,ఉద్యోగులు సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ సేవా యజ్ఞం అందరి ప్రశంసలు అందుకుంది.జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సేవా కార్యక్రమాలు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీతో ప్రారంభమయ్యాయి.పెన్నులు,పెన్సిళ్లు,నోట్‌బుక్స్ వంటి విద్యా సామగ్రిని అందజేయడం ద్వారా విద్యార్థులకు అండగా నిలిచారు.దీనిపై మండల విద్యాధికారి సురేంద్ర ప్రసాద్ స్పందిస్తూ,ఉద్యోగుల సంఘం చూపుతున్న ఈ చొరవ ఇతర సంస్థలకు ఆదర్శమని కొనియాడారు.అనంతరం,ఐడీఓసీ కాంప్లెక్స్‌లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 25 మంది ఉద్యోగులు ఉత్సాహంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.అలాగే గోదావరిఖనిలోని అమ్మ పరివార్ అనాథాశ్రమం తోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు స్కూల్ బ్యాగులు,నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.మధ్యాహ్నం జరిగిన వేడుకల్లో భాగంగా బొంకురి శంకర్ చే కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని ఇంత అర్థవంతమైన సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతో సంతృప్తినిచ్చిందని,ఉద్యోగుల సంక్షేమంతో పాటు సామాజిక సంక్షేమం కూడా టీఎన్‌జీఓస్ బాధ్యత అని పేర్కొన్నారు.అయ్యరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం మొత్తం ఉద్యోగ కుటుంబం సమిష్టి కృషితోనే సాధ్యమైందని,భవిష్యత్తులో విద్య,ఆరోగ్యం,పర్యావరణ రంగాల్లో మరింత విస్తృతంగా సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో టీఎన్‌జీఓస్ జిల్లా కోశాధికారి కొమురయ్య,జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి,స్వప్న కుమారి,ప్రవీణ్,శ్రీధర్, రమేష్,సరిత,అంజయ్య,నిశాంత్ రావు,స్వప్న,శివ, టీఎన్‌జీఓస్ గ్రామీణ సంఘం అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి,కార్యదర్శి ప్రేమ్ సాగర్,పట్టణ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ,కార్యదర్శి రాజిరెడ్డి,రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్,జిల్లా మాజీ కార్యదర్శి సందీప్ రావు,మంథని సంఘం కార్యదర్శి పవన్ రావు,వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని బొంకూరి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్

**- ఉద్యాన శాఖ వారి అద్వర్యం లో**




ధర్మారం, జూలై 10 : (ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లో రచ్చపల్లి గ్రామం లో గాగిరెడ్డి సునంద, గాగిరెడ్డి హేమలత వ్యవ సాయ క్షేత్రం లో శుక్రవారం రోజున 6 ఎకరాల లో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యం లో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్య క్రమం లో రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేష్ వారి చేతుల పై మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లో నీటి వసతి వున్న రైతులు ముందుకు రావాలని ప్రభుత్వ రాయితీ లు సద్వి నియోగం చేసుకోవని చూచించారు ఈ సంద ర్భంగా 2022 సంవత్సరం లో నాటిన ఆయిల్ పామ్ తోట ప్రస్తుతం రెండవ పంట కోతలు చేసిన రైతులను శాలువా తో సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి దిలేశ్వర్ రెడ్డి, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో కేషు కల్యాంకర్ ఉద్యాన డివిజన్ అధికారి సుంక మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి బి. మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ కొండా హరీష్, రైతులు ఆరే నర్సయ్య, చెరుకుతోట శంకరయ్య, ఏనుగు ఎల్లారెడ్డి చెరుకుతోట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**- తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలన్న మంత్రి అడ్లూరి**

**- నాషా ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ**

ధర్మపురి, జూలై 10 : ( ప్రజా కలం ప్రతినిధి )

యువత చదువుకునే సమయం లో డ్రగ్స్ జోలికి పోవద్దని, విద్యార్థులు మంచి మార్గం లో నడవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నశా ముక్త్ భారత్ కార్యక్రమం లో భాగంగా ధర్మపురి పోలీసుల ఆధ్వర్యం లో శుక్రవారం రోజున డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం లో భాగంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమం లో మంత్రి అడ్లూరి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రం లో డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోప దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీం లను ఏర్పాటు చేసిందని మంత్రి అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిల బెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్య తాయుతంగా వ్యవహరించా లని పిలుపునిచ్చారు. ఒక్క సారి మాత్రమే తీసు కుంటే ఏమవుతుంది అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని డ్రగ్స్‌కు బానిసైన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చ రించారు. అందువల్ల యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలు,




విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగు తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మంత్రి కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమ వుతుందని మంత్రి పేర్కొన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు ఎలాంటి సంకోచం లేకుండా ప్రభుత్వ సేవలను వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## మెట్‌పల్లి కోర్టుకు నూతన భవనాల నిర్మాణం కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు వినతి

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 10 (ప్రజా కలం) మెట్‌పల్లి కోర్టు ఆవరణలో నూతనంగా ఐదు కోర్టుల భవనాల నిర్మాణం చేపట్టాలని కోరుతూ మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఎస్. గోవర్ధన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రామ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం మెట్‌పల్లి కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకుందని, దాని స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన కోర్టు భవనం నిర్మించాలని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రతిపాదిత కొత్త కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్ గది, మండల్ లీగల్ సర్వీసెస్ కార్యాలయం, మీడియేషన్ సెంటర్, క్లయింట్ల కోసం వేచి ఉండే గది వంటి అవసరమైన సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆవరణకు ఆనుకుని ఉన్న 38 గుంటల ఎస్సారెస్పీ ఖాళీ స్థలాన్ని కోర్టు అవసరాల కోసం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కూడా కోరినట్లు వెల్లడించారు. అనంతరం బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నర్సింహారెడ్డి, లా సెక్రటరీ పాపిరెడ్డిలను కలిసి కోర్టుల అభివృద్ధి, న్యాయవాదులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన బార్ కౌన్సిల్ సభ్యుడు అనంత సేన రెడ్డి, హైకోర్టు న్యాయవాదులు అల్లూరి దివాకర్ రెడ్డి, ఎ. వినయ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, చెర్లపల్లి ఆనంద్ గౌడ్, ఒజ్జల శ్రీనివాస్, బిగుల్లా శంకర్ పాల్గొన్నారు.



## న్యూరో సర్జన్ కోసం సామాజిక కార్యకర్త వినతి



పెద్దపల్లి,జూలై 10 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో సర్జన్ వైద్యుడిని నియమించాలని, అలాగే అవసరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త కనుకుంట సదానందం కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనుకుంట సదానందం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉన్నప్పటికీ,న్యూరో సర్జన్ లేకపోవడంతో జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెదడు,వెన్నెముక,నరాలకు సంబంధిత అత్యవసర వైద్య సేవల కోసం ప్రజలు వరంగల్ లేదా హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల అత్యవసర సమయాల్లో విలువైన సమయం వృథా కావడమే కాకుండా, పేద,గ్రామీణ ప్రాంత ప్రజలపై ప్రయాణ మరియు వైద్య ఖర్చుల భారం అధికంగా పడుతోందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉందని ఆయన వివరించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత ప్రాతిపదికన న్యూరో సర్జన్‌ను నియమించి, తగిన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

## ఆయిల్‌పామ్ సాగుతో సంపన్న రైతుగా ఎదగండి

**జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్**




పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) వాతావరణ మార్పులు,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో,తక్కువ నీటితో అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఒకేరోజు 102 ఎకరాల్లో మెగా ఆయిల్‌పామ్ నాటకం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రైతు గౌరవెల్లి రవీందర్ రావు పొలంలో 4.5 ఎకరాల్లో జరిగిన ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఒక ఎకరం వరి సాగుకు అవసరమైన నీటితో నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని,సూక్ష్మ సేద్య పద్ధతులు పాటిస్తూ రైతులు తక్కువ నీటితో అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. మూడేళ్ల క్రితం ఆయిల్‌పామ్ సాగు చేపట్టిన రైతులు ప్రస్తుతం మంచి దిగుబడులతో సంతోషంగా ఉన్నారని, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నాలుగేళ్ల సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పంటల పోషక,నీటి యాజమాన్యం,తోటల నిర్వహణపై రైతులకు సాంకేతిక సూచనలు అందించిన ఈ కార్యక్రమంలో తిరుమల ఆయిల్ కెమ్ ఇండియా లిమిటెడ్ సీఈఓ కేషు కల్యాంకర్,ఉద్యాన అధికారులు, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు.

## ఐక్యతతోనే వృత్తిపరమైన అభివృద్ధి

**– నూతన జిల్లా అధ్యక్షులు నాంసాని నర్సయ్య**

**– జిల్లా పెయింటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక**

పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా పెయింటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం జిల్లా కేంద్రంలో కొలువుదీరింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ మంద భాస్కర్ యాదవ్,జిల్లా అధ్యక్షులుగా నాంసాని నర్సయ్య,ఉ



పాధ్యక్షులుగా దావల్ల రవి,అరికోల్ల వెంకటేష్,బండారి శ్రీనివాస్, సెక్రటరీగా మినుముల సది,క్యాషియర్లుగా చంద్రగిరి సుమన్,పల్లె విజయ్,సలహాదారులుగా మెంగని నాగరాజు,తాడం ప్రసాద్,గడ్డం శంకర్,గరిగంటి రాజేందర్,మహ్మద్ తాజ్, ఆర్గనైజర్లుగా శనిగరం నాగరాజు,గడ్డం లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు నాంసాని నర్సయ్య మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత పెయింటర్లందరూ ఏకతాటిపైకి రావడం గర్వకారణమని,భవన నిర్మాణ రంగ కార్మికులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తమ వృత్తికి,ఇంటి యజమానులకు తగిన గౌరవాన్ని ఇస్తూనే, సభ్యుల సమస్యల పరిష్కారానికి,సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి రవి నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ ఐక్యత భవిష్యత్తులో పెయింటర్ల హక్కుల సాధనకు,అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు.

## మహిళలకు రూ. లక్ష కోట్ల రుణాలు ఇస్తాం

జగన్నాధపురం: ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రైతుఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఎగ్గొట్టిన వడ్డీ రుణాలను చెల్లించామని భట్టి విక్రమార్క వెల్లడించారు. మా ప్రభుత్వ హయాంలో మహిళలకు రూ. లక్ష కోట్ల రుణాలు ఇస్తామన్నారు. ఇప్పటికే మహిళలకు రూ. 67 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాలు పరిమితిని.. రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని సూచించారు. మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు వ్యవస్థలోని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని వివరించారు. వ్యవసాయం వృత్తి కాదు.. అది మన సంస్కృతి.. జీవన విధానం అన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాలకు రూ. 5 వేలే ఇచ్చేందన్న భట్టి విక్రమార్క రైతు బంధు డబ్బులు జమ చేసేందుకు 160 రోజులు పట్టేదన్నారు. మా ప్రభుత్వం కేవలం 9 రోజుల్లో రైతుభరోసా నిధులు జమ చేస్తోందని తెలిపారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభ అనే పేరు పెట్టింది రైతులేనని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యను మరింత

# బలోపేతం చేయాలి



**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,జూలై10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేసి,చిన్నారులకు నాణ్యమైన విద్యా పునాదులు అందించేందుకు ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నిర్వహించిన ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో గత విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది 63 పాఠశాలల్లో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరో 48 పాఠశాలలకు విస్తరించడంతో ప్రస్తుతం మొత్తం 110 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల పట్టుదల,అంకితభావం,క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు కీలకమని అన్నారు. చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు ఆటలు,పాటలు, కార్యాచరణ ఆధారిత బోధన అందించడం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు సమయానికి పాఠశాలకు హాజరవుతూ చిన్నారులతో ఆసక్తికరమైన విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల నమోదు పెంపు కోసం అవసరమైన సహకారం ఏదైనా ఉంటే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో వివిధ అంశాలపై శిక్షణ అందిస్తున్నామని,ఈ శిక్షణ ద్వారా ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు చిన్నారులకు బలమైన విద్యా పునాదులు వేసే విధంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద,జిల్లా అకాడమిక్ అధికారి షేక్,రిసోర్స్ పర్సన్స్, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో డ్రైవర్ బీభత్సం

**- ముగ్గురు ప్రయాణికులు సహా ఐదుగురికి తీవ్ర గాయాలు**

పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మద్యం మత్తులో వాహనం నడపడం ఒకే కుటుంబంలోని ముగ్గురు వ్యక్తుల ప్రాణాల మీదకు తెచ్చింది. శుక్రవారం పెద్దపల్లిలోని మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం.. బొలెరో వాహన డ్రైవర్ ఉడుత దేవేందర్ మద్యం మత్తులో వాహనాన్ని అదుపు లేకుండా అతివేగంగా నడిపాడు. ఈ క్రమంలో ముందుగా వెళ్తున్న ఆటో ట్రాలీని,ఆ వెంటనే ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఓడేడు గ్రామానికి చెందిన రామగిరి వెంకటలక్ష్మి,మొండయ్య, రామకృష్ణలతో పాటు ఆటో డ్రైవర్ తూర్పటి సమ్మయ్య,కారు డ్రైవర్ బేతు అరవింద్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు కారు,ఆటో ధ్వంసం కాగా,బాధితుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి



చేరుకుని,క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా గంటపాటు ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్ స్తంభించి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడిన బొలెరో డ్రైవర్ దేవేందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి, నిబంధనలను తుంగలో తొక్కిన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉపాధి అవకాశాలపై సమగ్ర సర్వే

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్**



పెద్దపల్లి,జూలై 10:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దేశవ్యాప్తంగా ప్రజల ఉపాధి,సామాజిక-ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసేందుకు జాతీయ గణాంక శాఖ చేపట్టిన పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే పెద్దపల్లిలో ముమ్మరంగా సాగుతోంది. ఈ సర్వే నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్వే ప్రాముఖ్యతను వివరిస్తూ,2026 సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు,గ్రామాల్లో ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సర్వే ప్రధానంగా రెండు దశల్లో జరుగుతుందని,మొదట ప్రాథమిక వివరాలు సేకరించిన అనంతరం,ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు నెలకు ఒకసారి సంప్రదించి,వారి ఉపాధిలో వచ్చే మార్పులను అత్యాధునిక మొబైల్ ట్యాబ్ ద్వారా నమోదు చేస్తామని పేర్కొన్నారు. కుటుంబాల విద్యా అర్హతలు,వృత్తి విద్యా నైపుణ్యాలు,స్వయం ఉపాధి,రోజువారీ కూలీల పని గంటలు మరియు వేతనాలతో పాటు,గిగ్ ఎకానమీలో భాగంగా పని చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా జొమాటో,స్విగ్గి, రాపిడో,ఓలా,ఉబర్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధి పొందుతున్న గిగ్ వర్కర్ల వివరాలను సైతం ఈ సర్వేలో క్షుణ్ణంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు,ఉపాధి కల్పనపై సరైన అవగాహన కోసం ప్రజలు ఈ సర్వేకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ జడల సురేందర్,వార్డ్ ఆఫీసర్ పబ్బతినేని యశ్వంతరావు,బిల్ కలెక్టర్ సమ్మయ్య, మెప్మా ఆర్పీ అజ్మత్,మున్సిపల్ సిబ్బంది వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## మీ ప్రమాణం యాప్‌తో పారదర్శక పాలనకు శ్రీకారం

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ జూలై 10(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు 'మీ ప్రమాణం' యాప్ తో పాటు ప్రభుత్వ ఉద్యోగుల హాజరు, పనితీరును పర్యవేక్షించే సమగ్ర డ్యాష్‌బోర్డ్ వ్యవస్థను అమల్లోకి తీసుకువస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ ఎస్ డి కమిషనర్ రవికిరణ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, మీ-సేవ, వైద్య, విద్య తదితర శాఖల 70-80 శాతం సేవలను ఈ యాప్‌తో అనుసంధానం చేసి ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వివిధ శాఖలు వేర్వేరు యాప్‌ల ద్వారా ఉద్యోగుల హాజరును నమోదు చేస్తున్నందున,



అన్ని శాఖల హాజరు వివరాలను ఒకే డ్యాష్‌బోర్డ్‌లో సమీకరించి ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకువచ్చి, ప్రభుత్వ ఉద్యోగుల హాజరు, పనితీరు పర్యవేక్షణలో నిర్మల్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఈడీఎం నదీమ్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్లలో బీజేపీకి షాక్?

**- కీలక నేత రాజీనామాపై ఊహాగానాలు..!!**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 10 (ప్రజా కలం) : కోరుట్ల నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకునే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. బీజేపీకి చెందిన ఓ కీలక నేత త్వరలోనే పార్టీకి రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుతున్న సమాచారం ప్రకారం, ఆ నేత రేపు లేదా ఎల్లుండి తన రాజీనామాను అధికారికంగా ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామం మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాల్లో బీజేపీకి రాజకీయంగా ఎదురుదెబ్బగా మారే అవకాశముందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఆ నేత మరో రాజకీయ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఆయన ఏ పార్టీలో చేరనున్నారన్నది, రాజీనామాకు దారితీసిన అసలు కారణాలేమిటన్నది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు.

## 3వ వార్డులో 'సర్' దరఖాస్తుల నమోదు సక్సెస్

**ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి 300 మందికి పైగా దరఖాస్తులు పూర్తి చేసిన కౌన్సిలర్ బత్తుల నరేష్**



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 10 (ప్రజా కలం) మెట్‌పల్లి పట్టణంలోని 3వ వార్డులో 'సర్' దరఖాస్తుల నమోదు ప్రక్రియ విజయవంతంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాన్ని వార్డులో విస్తృతంగా చేపట్టారు. దరఖాస్తుల నమోదు సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అయోమయాన్ని గుర్తించిన 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా సేవలందిస్తూ, 300 మందికి పైగా ప్రజల దరఖాస్తులను పూర్తి చేసి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను సులభతరం చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా తమ సమయాన్ని కేటాయించి హెల్ప్ డెస్క్ నిర్వహించిన కౌన్సిలర్ బత్తుల నరేష్‌ను 3వ వార్డు ప్రజలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, యువకులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన ట్రాక్టర్ బైకు వ్యక్తి అక్కడికక్కడే మృతి

**– కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ**



ఎండపల్లి, జూలై 10 : ( ప్రజా కలం ప్రతినిధి ) మడక గ్రామం సుల్తానాబాద్ మండలానికి చెందిన నూనె రాజు తండ్రి రాములు వయస్సు 45 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను అతడు తన బైక్ పై వెల్గాటూర్ నుంచి ధర్మారం గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్య లో ఎండపల్లి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బుంక్ వద్ద వచ్చేసరికి తనకు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను నడుపుతున్న ఆరెల్లి ఈశ్వర్ తండ్రి కనకయ్య నివాసం అంబారిపేట తన ట్రాక్టర్ ని అతివేగంగా, అజాగ్రతగా నడిపి, తన తండ్రి నడుపు తున్న బైక్ కి టక్కరివ్వగా, తను కింద పడగా, తన తలకు రక్త గాయం అయి అక్కడికక్కడే మరణించి నాడని అతని కూతురు అయిన పెసరి శ్వేత భర్త శ్రావణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ఇట్టి దర్యాప్తు లో భాగంగా మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించినట్లు వెల్గటూర్ ఇన్చార్జీ ఎస్సై రవీందర్ తెలిపారు.

## గ్రామాల పారిశుద్ధ్య నిర్వహణలో సర్పంచ్ ల పాత్ర కీలకమైనది




నిర్మల్ జూలై 10 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)గ్రామాల పారిశుద్ధ్య నిర్వహణలో సర్పంచ్ ల పాత్ర కీలకమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సర్పంచ్ లకు గ్రామ పరిపాలన అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అత్యంత కీలకమని వివరించారు. ఇందుకోసం సర్పంచ్ లు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ అంశంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని వివరించారు. తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలన్నారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీ, ఆదాయ సృష్టి చేసుకోవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అంకితభావంతోకృషి చేయాలని తెలిపారు. ఈశిక్షణ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని పరిశీలించిన ఐఈడీ కోఆర్డినేటర్ రవీందర్




**చండూరు, జూలై 10 (ప్రజాకలం) :** చండూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో కొనసాగుతున్న భవిత కేంద్రాన్ని ఐఈడీ (సమగ్ర శిక్ష) కోఆర్డినేటర్ కత్తుల రవీందర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (దివ్యాంగులకు) అందిస్తున్న సేవలు, ఫిజియోథెరపీ తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు బోధించేందుకు ఉపయోగిస్తున్న ప్రత్యేక విద్యా బోధన సామగ్రి (టీఎల్ఎం)ని, కేంద్రం నిర్వహణ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల సిబ్బంది మరింత బాధ్యతగా వ్యవహరించాలని, వారిలో నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక ఉ పాధ్యాయురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో 24 మందికి 'సీఎంఆర్ఎఫ్' చెక్కుల పంపిణీ



**చండూరు, జూలై 10 (ప్రజాకలం) :** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు ఆపద్బంధువులా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన 24 మంది నుంచి లక్షల చెక్కులను ఆయన ఇబ్బందుల్లో మారుతి స్టల్ ఫర్నీచర్ వర్ లబ్ధిదారులకు ప్రభుత్వం వేస్తోందన్నారు. ఆపద సమయంలో అందుతున్న ఈ ఆర్థిక భరోసా మంజూరైన రూ. 6.94 ఎందరో ప్రాణాలను నిలబెడుతోందని పేర్కొన్నారు. ఆర్థిక విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి నాయకులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పంపిణీ చేశారు. ఈ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు సందర్భంగా సాగర్ రెడ్డి ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షుడు సుజావుద్దీన్, మండల మాట్లాడుతూ.. కార్పొరేట్ నాయకులు ఇరిగి రాజు, కడారి లక్ష్మణ్, దశరథ, బోడంగిపర్తి ఆస్పత్రుల్లో వైద్య చికిత్స మాజీ సర్పంచ్ వెంకన్న, రామేశ్వరరావు, కాటం రవి, యువజన చేయించుకుని ఆర్థికంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోము లింగస్వామి, ఉపాధ్యక్షుడు ఉన్న పేద గంట కంపు అశోక్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలీకరణ గడువులోగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జూలై10 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) గడువులోగా ఎస్ఐఆర్ డిజిటలీకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం లోకేశ్వరం, నర్సాపూర్ (జి), నిర్మల్ అర్బన్ మండలాల్లో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ముందుగా లోకేశ్వరం మండలం హవర్గా గ్రామంలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ తీరును పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఆన్ లైన్ యాప్ లో వివరాలు చూశారు. రోజువారీగా లక్ష్యాల ప్రకారం మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. అనంతరం నర్సాపూర్ (జి) మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. మండలంలోని మొత్తం ఓటర్ ల సంఖ్య, పంపిణీ చేసిన ఫారములు, ఇప్పటివరకు తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తిచేసిన ఆన్ లైన్ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సూపర్వైజర్లు ప్రక్రియను మొత్తం నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. స్థానిక ఓటర్ ఇంటికి వెళ్లి, వారు ఎస్ఐఆర్ పూరిస్తున్న తీరును చూశారు. ప్రక్రియపై సూచనలు చేశారు. నిర్మల్ పట్టణంలోని బర్కత్పురా ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియ లో ఓటర్లకు సహకారం అందిస్తారని వివరించారు. ఎటువంటి సందేహాలు ఉన్న అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్లు సూర్యారావు, లక్ష్మణ్, రాజు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, హవర్గా సర్పంచ్ భుజంగరావు, కౌన్సిలర్లు ఇర్ఫాన్, జాకీర్, మొహమ్మద్ రఫీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు నీటిపారుదల భూ సేకరణ పనులను

# వేగవంతం చేసి పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 10:

జిల్లాలో జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్హెచ్ఏఐ), రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా భూసేకరణ పురోగతిని పరిశీలించారు. సమావేశంలో భారత్‌మాల జాతీయ రహదారి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యూటేషన్, రహదారి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తయి రహదారి నిర్మాణం ముగిసిందని, మరికొన్ని సెక్షన్లలో భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యూటేషన్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. భూత్పూర్ మండలంలోని కోడూరు–హస్నాపూర్ గ్రామాల పరిధిలో పెండింగో ఉన్న భూసేకరణ పనుల పై కూడా చర్చించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం కాకుండా భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు. జడ్చర్లలో జాతీయ రహదారి పక్కనున్న ఇన్‌స్పెక్షన్ బంగ్లా భూములకు సంబంధించిన అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ పనులపై కూడా సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలు పూర్తయిన వెంటనే అవార్డులు జారీ చేయాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి పురోగతిని సమీక్షిస్తూ నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో ఉన్న సమస్యలను వెంటనే పరిశరించి మిగిలిన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన రిజర్వాయర్‌లకు సంబంధించిన భూసేకరణ అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భూసేకరంకు సంబంధించి ప్రభుత్వానికి పంపాల్సిన నివేదికలు, ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా పంపించాలని సూచించారు. ఉదండపూర్ రిజర్వాయర్ కు సంబంధించి రైతులకు పరిహారం చెల్లింపులు, పెండింగ్ కేసుల పరిష్కారం, హైకోర్టులో ఉన్న కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. భూసర్వేలను వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు లైసెన్స్ సర్వేయర్లను వినియోగించాలని, రోజువారీ పురోగతిపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఉదండాపూర్ పునరావాస పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణను కూడా సత్వరం పూర్తి చేసి, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, అర. డి.ఓ నవీన్, భూ సర్వే రికార్డుల శాఖ ఏ. డి అశోక్, చీనా× అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ, హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో జిల్లాల వారీగా ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. సమీక్ష సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అత్యున్నత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై నిరంతర సమీక్షలు నిర్వహిస్తూ బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌వోలు) పనితీరును రోజువారీగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఫారాల నింపడం, డిజిటైజేషన్ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇతర జిల్లాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అనుసరించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్‌లో వెనుకబడిన జిల్లాల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించిన ఆయన, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తిచేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి బీఎల్‌వో రోజుకు కనీసం 10 శాతం లక్ష్యాన్ని సాధించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తదుపరి సమీక్ష నాటికి వెనుకబడిన జిల్లాలు గణనీయమైన పురోగతి సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జాఫర్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలను ఆధునీకరించాలి

**కనీస మౌలిక సదుపాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి - యుద్ధ ప్రాతిపదన ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి**

**పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలి - కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**

**ప్రభుత్వ పాఠశాల కళాశాలలు సంపూర్ణ బంద్ పాటించాయి - ఏఐఎస్ఎఫ్ఆధ్వర్యంలో కూసుమంచి మండలం లో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం**

పాలేరు జులై 10( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని శుక్రవారం ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఉపసహరించుకోవాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్
ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టిన బంద్ లో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల బంద్ సంపూర్ణం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులుకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులపై ఉందన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ మరియు లెక్చరర్స్ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని అయన అన్నారు.గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్య రంగానికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు ప్రభుత్వం కొలువుదీరి 3, సంవత్సరాలు కావస్తున్నప్పటికి కనీసం విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం అంత్యంత బాధాకరమని వారు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విద్య రంగంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలను కళాశాలను ఆధునికరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.

నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు శిథిలావస్థకు చేరుకున్న భవనాలు స్థానంలో సొంత భవనాలు నిర్మించి గురుకుల సంక్షేమ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 10, వేల కోట్ల పైచిలుకు పెండింగ్ బకాయలను తక్షణ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారి హెచ్చరించారు ఈ బంద్ కు సహకరించిన విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులకు మేధావులకు ప్రజాతంత్ర వాదులకు ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో. నవీన్ రాజేష్ క్రాంతి ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్ తొలి వార్డులో డ్రైనేజీ పనులకు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్

నందిగామ జులై 10
ప్రజా కలం ప్రతినిధి

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో 1 మరియు 3 వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, మాజీ ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్, భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

1 వార్డు సభ్యు రాలు మానుక స్వాతి సురేష్, 3వార్డు సభ్యులు యం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుప ర్చడం, మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, మండల సమన్వయ కమిటీ సభ్యుడు పసుల బుచ్చయ్య, షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దారుర్ సతీష్, షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాకలి నరసింహ, నందిగామ మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్, పి.ఎస్.ఎస్ డైరెక్టర్ మర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మిమ్మతో పాటు వార్డు సభ్యులు మంచన్‌పల్లి భాస్కర్ గౌడ్, మహమ్మద్ ఖలీద్, గునుగుర్తి రాజశేఖర్, పబ్బి ప్రవీణ్, పూజిత, పబ్బే శేఖర్, సోలిపేట శ్రీనివాస్, విగ్నేశ్వరి, రాయుడు రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎం యాదగిరి గౌడ్, పబ్బే రవితేజ, చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, నాయకులు సిద్దిమీయ్య, గునుగుర్తి రత్నయ్య, అన్నారం నరసింహ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, ఏం అశోక్ గౌడ్, మరికల్ మహేందర్, వెంకట్ చారి, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు చాలా విలువైనవి ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకోవాలి

**– ప్రత్యేక సమగ్ర సవరణ శిబిరంలో ఓటరు నమోదు ఫారాలు సమర్పించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**

మరిపెడ ప్రజా కలం న్యూస్ జూలై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మరిపెడ మండలం, మరిపెడ మున్సిపాలిటీలో నిర్వహించిన సహాయ శిబిరంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ర నాయక్ గారు తమతో పాటు తమ కుటుంబ సభ్యుల ఓటరు నమోదు, సవరణకు సంబంధించిన ఫారాలను పి.ఎల్.ఓ శ్రీమతి ఉమా గారికి అందజేశారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటరు వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైన సవరణలు పూర్తి చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఒక్కరూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ పెండ్లి రఘువీర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గుగులోతు రవి నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ విశారపు శ్రీపాల్ రెడ్డి , మరిపెడ మున్సిపాలిటీ బీఎల్ఏ సూపర్వైజర్ శ్రీ అక్కినపల్లి వెంకట సాయి స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి వెటర్నరీ ఉద్యోగుల ఘన సన్మానం

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తాం - టిఎన్జిఓస్ జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్



జూలై 10 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్)

వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్‌కు ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సదానందం, జిల్లా కోశాధికారి కిరణ్‌లకు వరంగల్ జిల్లా వెటర్నరీ ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ అభినందన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ, వెటర్నరీ శాఖకు చెందిన ఉద్యోగి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘంలో వివిధ హోదాల్లో సేవలందించిన తనను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగుల సహకారంతో వారి హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి సదానందం మాట్లాడుతూ, ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటూ కేంద్ర సంఘం పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వెటర్నరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేష్ మాట్లాడుతూ, తన సోదర సమానుడైన గాజె వేణుగోపాల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందదాయకమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి గణేష్, జనగామ జిల్లా అధ్యక్షుడు హఫీజ్, కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజీమ్ పాషా, ఈసీ సభ్యుడు షికర్మియా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల ఉపేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గంధం లక్ష్మణ్, ములుగు జిల్లా కార్యదర్శి సుదర్శన్, సిటీ కోశాధికారి శ్రీనివాస్‌తో పాటు విజేందర్, యాదగిరి, సాయి, రవికుమార్ తదితరులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వెటర్నరీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి మాటలు మార్చారంటూ కాంగ్రెస్ విమర్శలు

### - కాళేశ్వరం అంశంపై గత వ్యాఖ్యలను గుర్తుచేసిన సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం - బీఆర్ఎస్ నేతలపై ఘాటు విమర్శలు.



జూలై 10 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకుడు జీవన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఆయన గతంలో చేసిన ప్రకటనలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ కేసీఆర్ వ్యక్తిగత గుర్తింపు కోసమే జరిగిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా చేశారని వ్యాఖ్యానించిన జీవన్ రెడ్డి, ప్రస్తుతం అదే ప్రాజెక్టును సమర్థిస్తూ మాట్లాడడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని యాకాంతం ఆరోపించారు. పార్టీ మారిన తర్వాత మాటలు మార్చడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే ముందు, హరీష్ రావు కాళేశ్వరం అంశంలో అంతటి నిపుణుడైతే కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే ఆయనకు పూర్తి బాధ్యతలు ఎందుకు అప్పగించలేదో సమాధానం చెప్పాలని యాకాంతం సవాల్ చేశారు. హరీష్ రావు, కేటీఆర్ నాయకత్వంపై అంత నమ్మకం ఉంటే కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేసి వారికి అవకాశం ఇవ్వాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర సంస్థలు, సంబంధిత నిపుణులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై స్పందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. కాళేశ్వరం అంశమే బీఆర్ఎస్ ఎన్నికల పరాజయానికి ప్రధాన కారణాల్లో ఒకటని గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, ఆధారాలు లేని రాజకీయ ఆరోపణలు చేస్తూ ముందుకు వెళితే బీఆర్ఎస్‌కు మరింత రాజకీయ నష్టం తప్పదని యాకాంతం హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షులకు నాయకుల ఘన సన్మానం

### పోశాల వెంకన్న గౌడ్, ఈగ దామోదర్‌కు షాలువాలతో సత్కారం -పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నేతల పిలుపు

(వరంగల్/వర్ధన్నపేట) జూలై 10 – ప్రజాకలం ప్రతినిధి:

వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోశాల వెంకన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విద్యావేత్త ఈగ దామోదర్ నియామకం కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. వర్ధన్నపేట పట్టణంలోని 3వ, 10వ డివిజన్ ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన అధ్యక్షులకు షాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కార్యకర్తలే వెన్నెముక అని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో నూతన అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తలతో





సమన్వయం చేసుకుంటూ మండలంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్ కూడా పట్టణంలోని ప్రతి డివిజన్‌లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, పార్టీకి సమర్థ నాయకత్వం అందిస్తున్నందుకు ఆయనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకులు కొండేటి మహేందర్, జన్ను నవీన్ బాబు, అయిత యాకాంతం, మల్లెపాక భాస్కర్, అయిత సుధాకర్, కొండేటి సుధాకర్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు

### -9 రోజుల్లోనే రూ.9,000 కోట్ల రైతు భరోసా

### -ఖమ్మం రైతు ఆశీర్వాద సభ ముగింపు కార్యక్రమాన్ని వర్ధన్నపేట రైతు వేదికలో ప్రత్యక్షంగా వీక్షించిన ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్



జూలై 10 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు ఆశీర్వాద సభ' ముగింపు కార్యక్రమాన్ని వర్ధన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని కేవలం 9 రోజుల్లోనే రూ. 9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభకు దాదాపు మూడు లక్షల మంది రైతులు, మహిళలు హాజరై విజయవంతం చేశారని తెలిపారు. ఈ సభలో రైతు భరోసా చివరి విడతగా రూ. 1,009 కోట్ల పంట పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేయడంతో వానాకాలం పంట పెట్టుబడి సాయం పంపిణీ ప్రక్రియ పూర్తయిందన్నారు. అలాగే రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వెల్లడించారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతు భరోసా వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్నదాతలకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకుడు మరుపట్ల సాయికుమార్, కాంగ్రెస్ నాయకుడు అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం.. పారదర్శక పాలనతో ముందుకు సాగాలి

### - వర్ధన్నపేటలో మూడు మండలాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఓరియెంటేషన్

### - 16వ ఆర్థిక సంఘం నిధుల సమర్థ వినియోగంపై డి పి ఓ దిశానిర్దేశం

### - వి.జి. రామ్ చట్టంపై అవగాహన కల్పించిన అధికారులు

### - ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపు

జులై 10, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట):

గ్రామాల సమగ్ర అభివృద్ధికి పారదర్శక పాలన, నిధుల సమర్థ వినియోగం, ప్రజల భాగస్వామ్యమే ప్రధాన లక్ష్యాలుగా పనిచేయాలని జిల్లా డి పి ఓ సూచించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మూడు మండలాల గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఓరియెంటేషన్ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డి పి ఓ కల్పని ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలనలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశానికి డి పి ఓ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి పి ఓ మాట్లాడుతూ, 16వ ఆర్థిక సంఘం నిధులు, గ్రామ పంచాయతీ సాధారణ నిధులు, ఇతర అభివృద్ధి నిధులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. ప్రతి రూపాయి గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత, పారదర్శకత, ప్రజల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. డి ఎల్ పి వేధవతి మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్‌లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను వేగంగా పరిష్కరించాలని అన్నారు. డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యదర్శులతో సమన్వయంగా పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఓరియెంటేషన్ కార్యక్రమంలో అధికారులు వి.జి. రామ్ (విలేజ్ గవర్నెన్స్



) చట్టం లక్ష్యాలు, గ్రామ పాలనలో సర్పంచ్‌లు, కార్యదర్శుల బాధ్యతలు, అధికారాలు, విధులు, గ్రామసభల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, పారదర్శక పరిపాలన, ఆర్థిక క్రమశిక్షణ, ఆన్‌లైన్ సేవల అమలు, నిధుల లెక్కల నిర్వహణ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కొత్త చట్టం ప్రకారం గ్రామ పాలనను మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డి ఎల్ పి వేధవతి, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ జమ్మిలాల్, రాయపర్తి ఎమ్ పి డి ఓ శ్రీనివాస్, పర్వతగిరి ఎమ్ పి ఓ శేషు, మూడు మండలాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చదువే మన జీవితాలను మార్చగల ఆయుధం

### - స్వేరోస్ ఆధ్వర్యం లో జరిగిన ఇంటర్ టాపర్స్ సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి.

### - ఇంటర్ విద్యార్థినిల కొరకు 2 వైట్ బోర్డ్ లు బహుకరించిన యంఈఓ.



( వరంగల్/ పర్వతగిరి ) జూలై 10, ప్రజాకలం ప్రతినిధి.

స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం పర్వతగిరి లో ఇంటర్ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినిలకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే. నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాలను మార్చగల ఏకైక ఆయుధం చదివే అని ఎన్ని ఆటంకాలు ఎదురైనా అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారే జయరాజ్ తేజస్విని లు మాట్లాడుతూ అమ్మాయిలు చదువులో ముందుండాలనీ అలాంటి వారికి ప్రోత్సాహకాన్ని అందించడంలో స్వేరో నెట్వర్క్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఎన్సిసి ఆర్ డి సి క్యాడేట్ భార్గవి మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని, భయం విడాలని, క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటర్ ఎంఎల్ టి గ్రూప్ లో అత్యధిక మార్కులు సాధించిన కల్పన, వైష్ణవి, లాస్య లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థినిలకు అవసరమైన6 వేల రూపాయల విలువగలిగిన రెండు వైట్ బోర్డులను పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, కేజీబీవీ సీ ఆర్ టి లు సునీత, శోభా, రజిత, శిరీష్, స్వప్న, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను తూట్లు

### - యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

### - భారతీయ గోర్ బంజారా పోరాట సమితి

### - బానోత్ దుర్గాప్రసాద్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జులై 10: (ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధి గిరిజన ప్రాంతం అయినప్పటికీ, ఇక్కడ ఏజెన్సీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. గిరిజనేతరులు రాజకీయ అండ, అధికారుల సహకారంతో యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ బహుళ అంతస్తుల అపార్ట్ మెంట్లు, వాణిజ్య సముదాయాలు నిర్మాణాలు చేపడుతున్నారని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు భూములు కొనుగోలు చేయడం, నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా నేరం. కానీ ఇక్కడ చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే చట్టాలను ఉల్లంఘిస్తున్నారు" అని ఆరోపించారు.

**కాగితాలపైనే చట్టం – నేలపై దోపిడీ**

ఎల్.టి.ఆర్ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఆస్తులు కొనడానికి వీలులేదు. కానీ చుంచుపల్లి మండలంలో గత కొన్నేళ్లుగా ఈ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున బహుళ అంతస్తులు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు. పంచాయతీ కార్యదర్శులు కనీసం అనుమతులు లేని భవనాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు చర్యలు మాత్రం శూన్యం

**గిరిజనుల భూములు గల్లంతు**

స్థానిక గిరిజనుల పేరుతో ఉన్న భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిపై బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి కోట్లకు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల అసలైన గిరిజనులు భూమి కోల్పోయి రోడ్డున పడుతున్నారని తెలిపారు. ఈరోజు విద్యానగర్ లో మొదలైంది, రేపు మొత్తం ఏజెన్సీ ప్రాంతానికే పాకుతుంది. ఇప్పుడు కట్టడి చేయకపోతే రాబోయే తరాలకు గిరిజనులకు భూమి అనేది మిగలదు అని హెచ్చరించారు.

**ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి స్వయంగా విచారణ జరిపి, అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి బాధ్యులపై ఎల్.టి.ఆర్ చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# నిజామాబాద్ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 10: పారదర్శక ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఎన్ సీ సీ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ అమలులో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఒకింత వెనుకబడి ఉన్నందున అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి రిటైర్డ్ ఉద్యోగులు, ఎన్ సీ సీ క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సరైన వివరాలతో నింపి, సకాలంలో బీ ఎల్ ఓ (BLO) లకు అందించేలా అధికారులు చొరవ చూపాలని స్పష్టం చేశారు.

గుర్తింపు కార్డుల సమర్పణ:

గత 2002 ఎస్ ఐ ఆర్ జాబితా వివరాలను బీఎల్ఓ యాప్ ద్వారా లేదా ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ నుండి పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ ఆ వివరాలు లభించని వారు, ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని నకలును జత చేస్తూ ఎన్యూమరేషన్ ఫారం సమర్పించవచ్చని సూచించారు.

ఫారాలు ఇవ్వని వారి పేర్ల తొలగింపు:

ఓటర్లకు ఈ విషయాలపై విస్తృతంగా అవగాహన కల్పించి, గడువు కంటే ముందే ఫారాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.

అప్పుడే ఆబ్సెంట్, షిఫ్టెడ్, డిలీట్, డెత్ ఓట్లను ఖచ్చితంగా గుర్తించడానికి, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను అందించని ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుండి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీవైఎస్ఓ పవన్ కుమార్, ఎన్ సీ సీ అధికారి రాజశేఖర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మరియు ఏఈఆర్ఓ లు పాల్గొన్నారు.

# బొమ్మలరామారం పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

## బొమ్మలరామారం పిఏసిఎస్ నూతన చైర్మన్ గా సింగిర్తి మల్లేశం.



బొమ్మలరామారం (ప్రజా కలం): జూలై 10 పంట రుణాలు,ధాన్యం కొనుగోలు వంటి సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా , బొమ్మలరామారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగాపూర్ చౌరస్తా నుంచి బొమ్మలరామారం పీఏసీఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రజాప్రతినిధులు, రైతులు, సహకార సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలుకుతూ నినాదాలతో మండలం మార్మోగింది. అనంతరం పీఏసీఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు సింగిర్తి మల్లేశంతో పాటు డైరెక్టర్లు ఉట్ల నర్సింహ, సిద్దెంకి అండాలు, దీరావత్ శంకర్ నాయక్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, మోటె గట్టయ్య, ఇదులకంటి రాజిరెడ్డి,నచమైన వెంకటేష్, గౌలిపల్లి కృష్ణారెడ్డి, ఏనగండ్ల వీరేశం,మన్నెం నరసింహ రెడ్డి, సూర్వి భిక్షపతి గౌడ్, కట్ట భవాని అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు సహకార సంఘాలు రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమైన సంస్థలని అన్నారు రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించి సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని నూతన పాలకవర్గానికి సూచించారు. సహకార సంఘాలు రైతులకు మరింత చేరువై పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు, ధాన్యం కొనుగోలు వంటి సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని నూతన పాలకవర్గానికి సూచించారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చీర సత్య నారాయణ,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యాంజాల కళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఫకీర్ సంగీత,మండల వ్యవసాయ అధికారులు, పిఏసిఎస్ సీఈవో జయేందర్, శ్రీరాములు నాయక్,ఏర్వా హేమంత్ రెడ్డి,రాష్ట్ర ఆదివాసి సెక్రెటరీ రాజు నాయక్,మండల యువజన విభాగం అధ్యక్షులు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మైలారం సుదర్శన్, జూపల్లి శ్రీకాంత్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామిడి రామిరెడ్డి, రామిడి జంగారెడ్డి, మాజీ సర్పంచ్ భోగా కల్పనా వెంకటేష్, గంగాదేవి హనుమంతు, మన్నెం నరేందర్ రెడ్డి, సుంచు యాదగిరి, నందరాజ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రైతు ఆశీర్వాద సభ

## హర్షం వెలిబుచ్చిన అన్నదాతలు

## కంజర్ రైతు వేదిక నుండి రైతులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 10 : అన్నదాతకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రస్తుత ఖరీఫ్ సీజన్-2026 కు సంబంధించి నిధులను అందించిన నేపథ్యంలో శుక్రవారం అట్టహాసంగా రైతు ఆశీర్వాద సభ నిర్వహించారు.

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనగా, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వర్చువల్ విధానం ద్వారా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు వేదికల నుండి రైతులు ఎంతో ఆసక్తితో వీక్షించారు.

ఇందులో భాగంగానే మోపాల్ మండలం కంజర్ రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కల్లు గీతా కార్మిక సొసైటీ చైర్మన్ శేఖర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఆత్మ పీ.డీ తిరుమల ప్రసాద్ తదితరులు స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ. 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు భరోసా నిధులను వినియోగిస్తూ ఖరీఫ్ పంటల సాగుకు శ్రీకారం చుట్టామని రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఎన్యూమరేషన్ ఫారం అందించకపోతే ఓటరు జాబితాలో పేరు గల్లంతు : కలెక్టర్

కాగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అనుసరిస్తూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బూత్ లెవెల్ అధికారికి అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. కంజర్ రైతు వేదికలో కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రతి ఓటరు ప్రాధాన్యత ఇస్తూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలు బీఎల్ఓ లకు సమర్పించాలని అన్నారు. లేని పక్షంలో ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు అందరూ ఎన్యూమరేషన్ ఫారంలు అందించాలని, ఈ మేరకు ప్రజాప్రతినిధులు కూడా తమవంతు బాధ్యతగా చొరవ చూపాలని తెలిపారు.

# 5 వ తెలంగాణ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన సైబరాబాద్ పోలీసులు

## విజేతలను ఘనంగా సత్కరించిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్

## 9 స్వర్ణాలు, 8 రజతాలు, 20 కాంస్యాలతో అద్భుత ప్రదర్శన






శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి: జూలై 10 మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జూలై 8, 9 తేదీల్లో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్--2026లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్లస్టర్--ఏ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబర్చి మొత్తం 37 పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని విజేతలను ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., ఘనంగా సత్కరించి నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేశారు. ఈ క్రీడా పోటీల్లో సైబరాబాద్ పోలీసులు 9 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు, 20 కాంస్య పతకాలు సాధించి మొత్తం 37 పతక ఈవెంట్లలో విజయం నమోదు చేశారు. యోగా, ఆర్మ్ రెజ్లింగ్, వుషు, తైక్వాండో, బాక్సింగ్, కరాటే, జిమ్నాస్టిక్స్, పెన్‌చక్ సిలాట్, పవర్‌లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ తదితర వ్యక్తిగత, జట్టు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తూనే పరిమిత సమయంలో సాధన చేసి ఇంతటి విజయాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఇదే క్రీడా స్ఫూర్తిని అన్ని క్రీడల్లోనూ కొనసాగించి సైబరాబాద్ పోలీసుల కీర్తి పతాకాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, క్రీడా సామగ్రి, ఇతర సౌకర్యాల కల్పనకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పోలీస్ ఉద్యోగంలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఎంతో ముఖ్యమని, క్రీడలు ఒత్తిడిని తగ్గించి విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడతాయని సీపీ తెలిపారు. ప్రతి పోలీసు ఉద్యోగి ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. ప్రస్తుతం పతకాలు సాధించిన క్రీడాకారులు మరెందరికో స్ఫూర్తిగా నిలిచి కొత్త ప్రతిభను వెలికితీయాలని అన్నారు. క్రీడలు వ్యక్తులనే కాదు, దేశాల మధ్య కూడా స్నేహం, ఐక్యత, పరస్పర అవగాహనను పెంపొందించే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. పోలీసు శాఖలో కూడా క్రీడా స్ఫూర్తితో కలిసి పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. తెలంగాణ పోలీస్ గేమ్స్ ఔ స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు సాధించిన అధికారులు, సిబ్బందిని సైబరాబాద్ సీపీ అభినందించారు. వారి కృషి, క్రమశిక్షణ, అంకితభావం ఇతర పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో సైబరాబాద్ పోలీసు క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ పుష్ప, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ వెర్షన్ మీడియా ప్రచురణకు అనువుగా, వార్తా శైలిలో, పునరుక్తులు తగ్గించి రూపొందించబడింది.

# దమ్మన్నపేట్‌లో త్వరలో భూ రీ-సర్వే: ఏడి శ్రీనివాసులు

## ఉప్లూర్ రైతు వేదికలో ఘనంగా గ్రామసభ

## ప్రతి భూమికి కేటాయించనున్న 'భూధార్' నంబర్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 10: నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలోని దమ్మన్నపేట్ గ్రామ భూ సమస్యల పరిష్కారానికి అధికారులు వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉప్లూర్ రైతు వేదికలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు మండల రెవెన్యూ అధికారులు, సర్వే విభాగం ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వే విభాగం ఏడి (ఇూణ) శ్రీనివాసులు మాట్లాడుతూ.. దమ్మన్నపేట్ గ్రామంలో త్వరలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూముల రీ-సర్వేను అత్యంత పారదర్శకంగా చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సర్వే ద్వారా ప్రతి రైతు భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు లభిస్తాయని ఆయన హామీ ఇచ్చారు. రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన తర్వాత, ప్రతి భూమికి ప్రత్యేకంగా సరికొత్త 'భూధార్' నంబర్‌ను కేటాయించనున్నట్లు ఆయన వివరించారు. రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని రకాల ఒరిజినల్ పత్రాలను, రికార్డులను ముందుగానే సిద్ధం చేసుకొని ఉంచుకోవాలని ఏడి సూచించారు.

క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే సమయంలో అధికారులకు, సిబ్బందికి రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం భూ సరిహద్దులు, యాజమాన్య హక్కులపై రైతులకు ఉన్న పలు సందేహాలను అధికారులు ఈ గ్రామసభలో నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఐలు శేఖర్ వర్మ, జగదీశ్వర్, కమ్మర్‌పల్లి తహసీల్దార్ ఎం. నరేష్, ఆర్ఐ శరత్‌కుమార్, మండల రెవెన్యూ సిబ్బంది మరియు దమ్మన్నపేట్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం ఫలితం

## - ఐ అండ్ పి ఆర్ కమిషనరేట్ కు 'డిపిఆర్ఓ సరెండర్'

## - ఇన్‌ఛార్జి డీపీఆర్వోగా అడిషనల్ కలెక్టర్ గిరికి బాధ్యతలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 10 ప్రజాకలం : కామారెడ్డి డీపీఆర్వో తిరుమలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐ అండ్ పీఆర్ కమిషనరేట్‌కు సరెండర్ చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం వహించడంతో పాటు వారిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.



గత కొంత కాలంగా డీపీఆర్వోకు, జర్నలిస్టులకు మధ్య విభేదాలు కొనసాగుతు న్నాయి. అక్రిడిటేషన్ కమిటీ ఫైనల్ చేసిన జాబితా ప్రకారం కార్డులు జారీ చేయడంలో డీపీఆర్వో తిరుమల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జర్నలిస్టులు అసంతృప్తితో ఉన్నారు.

మున్సిపల్ ఎన్నికల ఫలితాల సమయంలో డీపీఆర్వో తీరును నిరసిస్తూ జర్నలిస్టులు ధర్నా కూడా చేపట్టారు. ఇటీవల అక్రెడిటేషన్ కార్డుల జారీ అంశంపై జర్నలిస్టులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్?కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా ఆమె తీరులో మార్పు రాకపోవడంతో బదిలీ చేయాలని లేదా సొంత శాఖకు ఆమెను సరెండర్ చేయాలని జర్నలిస్టులు పట్టుబట్టారు. దీంతో కలెక్టర్ చర్యలు తీసుకుని ఐ అండ్ పి ఆర్ కమిషనరేట్ కు సరెండర్ చేశారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి డీపీఆర్వోగా అడిషనల్ కలెక్టర్ గిరికి బాధ్యతలు అప్పగించారు.

# అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుని వారి నివాసంలో కలిసి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం కొంపల్లి సర్కిళ్లలో రూ. 13కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్లో నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను మంత్రికి శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నివేదికను పరిశీలించి సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను స్థానిక సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకు పంపిస్తూ, వీలైనంత త్వరగా ప్రతిపాదిత పనులను మంజూరు చేసి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తో తదితరులు పాల్గొన్నారు.






## జెఆర్ ఆత్మరక్షణ పోటీల్లో ప్రతిభ..

### కొడకండ్ల యువకుడు కంసాని రమేష్‌కు ఏసీపీ ప్రశంస

గజ్వేల్ :10 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్: గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జెఆర్ ఆత్మరక్షణ నైపుణ్యాల పోటీలు, ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచి, ప్రశంసాపత్రం,మెడల్‌ను పొందిన సిద్దిపేట జిల్లా కొడకండ్ల గ్రామానికి చెందిన యువకుడు కంసాని రమేష్‌ను గజ్వేల్ ఏసీపీ నర్సింలు అభినందించారు.ఈ పోటీల్లో సుమారు 2,000 మంది పాల్గొనగా,1,212 మంది విజేతలుగా నిలిచారు.విజేతల్లో స్థానం సంపాదించిన రమేష్‌ను ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ,యువత తమ ఆత్మరక్షణ నైపుణ్యాలను సమాజ ప్రయోజనానికి వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - 16వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి

గజ్వేల్:10 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శుక్రవారం రోజున 'సానిటేషన్ డ్రై డే – ఫ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా



వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి వార్డులో పర్యటించి,ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పాడైపోయిన ప్లాస్టిక్ డ్రమ్ములు,పాత సామాన్లు,టైర్లు, కూలర్ల వంటి వాటిలో వర్షపు నీరు చేరకుండా జాగ్రత్త వహించాలన్నారు.అలాగే, పారిశుధ్యం మరియు దోమల నివారణపై వార్డు వ్యాప్తంగా ప్రజలకు మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి: కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:10 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లాలో సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జూమ్ సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులతో సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.పనితీరు తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను ఏఈఆర్ఓలు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ,బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుని లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు అదనపు సిబ్బందిని వినియోగించి వార్డులు, గ్రామపంచాయతీల్లో ఎన్యూమరేషన్ ఫారాల నింపడం, డిజిటలైజేషన్‌ను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ విధులకు సంబంధించిన ప్రతి శాఖ అధికారి ఈ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, సీసీలు, వాలంటీర్లు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని అదే రోజు సాయంత్రానికల్లా 100 శాతం పూర్తి చేయాలని, బీఎల్ఓల మొబైల్ యాప్‌లో పెండింగ్‌లో ఉన్న బూత్ లెవల్ కాల్స్‌ను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో డీపీఓ రవీందర్, ఏఓ రాజ్‌కుమార్,డీడబ్ల్యూఓ శారదతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఎస్ ఐ ఆర్ పై సంగారెడ్డి కలెక్టర్ సమీక్ష

**-రెండు రోజుల్లోగా 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలి**

**-ఏఈఆర్‌వోలు పోలింగ్ స్టేషన్ వారీగా ప్రతిరోజూ సమీక్ష నిర్వహించాలి**

**-ఎస్ఐఆర్ అమలులో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు**

**-ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బీఎల్ఓలకు అందించాలి**

**-బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి బీఎల్ఓలకు సహకరించాలి -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి, ప్రతినిధి జూలై 10( ప్రజా కలం ): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి వీలైనంత త్వరగా సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఫారాల వివరాలను నిర్దేశిత గడువులోగా డిజిటలైజ్ చేయాల్సి ఉన్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్ఐఆర్ అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు సాధించిన పురోగతిని తెలుసుకొని, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, వాటి వివరాల డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఏఈఆర్‌వోలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పురోగతి చూపని అధికారులపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా తీసుకోరాదని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని స్పష్టం చేశారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో శని, ఆదివారాలు కూడా ప్రత్యేకంగా పనిచేసి, వచ్చే సోమవారం నాటికి 50 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించాలని, ఏఈఆర్‌వోలు, ఈఆర్‌వోలు పోలింగ్ స్టేషన్ వారీగా ప్రతిరోజూ సమీక్ష నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి బిఎల్ఓ లను మానిటరింగ్ చేయాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేసి రోజువారీ ప్రగతి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. బీఎల్ఓలకు సహకారం అందించేలా వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, అవసరమైన ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను సరైన విధంగా పూరించడంలో ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. అదేవిధంగా, బూత్ లెవల్ ఏజెంట్లు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్లు పూరించిన ఫారాలను సకాలంలో బీఎల్ఓలకు అందేలా సమన్వయం చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీవీవీపీలో ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి!

### రెగ్యులర్ కమిషనర్, డైరెక్టర్‌ను వెంటనే నియమించాలని డిమాండ్

గజ్వేల్, జూలై 10: తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ), డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ (డీఎస్‌హెచ్) పరిధిలోని ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గజ్వేల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కూడా ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. టీవీవీపీ కమిషనర్ పదవి గత 40 రోజులుగా ఖాళీగా ఉండటంతో పాటు డైరెక్టర్ నియామకం కూడా లేకపోవడం వల్ల పరిపాలనలో శూన్యత ఏర్పడి, ఉద్యోగుల సర్వీస్, పరిపాలనా అంశాలకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వారు పేర్కొన్నారు. టీవీవీపీకి పూర్తి స్థాయి రెగ్యులర్ కమిషనర్, డైరెక్టర్‌లను వెంటనే నియమించాలని, పెండింగ్‌లో ఉన్న రీడిప్లాయ్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని, సాధారణ బదిలీలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అలాగే వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులతో పాటు అన్ని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని, రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, సర్వీస్ రిజిస్టర్లను సంబంధిత ఆసుపత్రులకు పంపించాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కొనసాగింపు ఉత్తర్వులను ముందుగానే జారీ చేసి, వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని,విధుల్లో ఉన్న ఎంటీఎస్ ఉద్యోగుల పోస్టులను బదిలీల సమయంలో ఖాళీలుగా చూపవద్దని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనివక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని తెలంగాణ వైద్య ఉద్యోగుల ఐక్యవేదిక హెచ్చరించింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో ప్రభుత్వ వైద్య సేవల సామర్థ్యం, సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని వారు పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో డా. సుశీల రత్నం, డా. ప్రణీత, డా. శ్రీధర్, డా. సుమన్, డా. కళ్యాణ్




కుమార్, డా.సమీక్ష, తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నర్సింహులు, హెఫ్జిబా, విమల, నర్సింగ్ సూపర్ ఇండెంట్ శివపార్వతి, ఉమా మహేశ్వరి, జగదాంబ, ఉజ్మా కటూన్, రోజ్‌లైన్, లక్ష్మి, మోహన్, శశిప్రియ, రమాదేవి, రాణి, రేఖ, తెలంగాణ మెడికల్ ఉ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్,మంజూష, తదితరులు పాల్గొన్నారు..

### ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

# రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 10: శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమీక్షా సమావేశం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ యందు నిర్వహించగా , ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్.హెచ్. ఓ లు ,ఎస్సైలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని,చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని,వాహనాల తనిఖీలు మరియు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య ,హత్యాయత్నం , చోరీలు,మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు,డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా,పేకాట,గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్మూర్ సబ్ డివిజన్ నిర్మల్ , జగిత్యాల జిల్లా సరిహద్దు వరకు ఉన్నందున అక్కడి నుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ,రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట , గుట్కా ,ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.రిసెప్షన్ నిర్వహణ,రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి,నేరాల నియంత్రణలో సాంకేతిక




పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి,సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం,రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్...



# పటాన్‌చెరు ఆసుపత్రిలో వైద్యుల కొరత

### -పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని సీపీఎం డిమాండ్..

పటాన్‌చెరు, జూలై 10 (ప్రజా కలం ప్రతినిధి)

పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత,వైద్య సదుపాయాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు




కే. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యుడు బి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రిని సందర్శించిన నాయకులు రోగుల సమస్యలను తెలుసుకున్నారు. ఆసుపత్రికి 47 మంది వైద్యులు అవసరం ఉండగా ప్రస్తుతం 18 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని తెలిపారు.రోజూ సుమారు 500 మంది రోగులు వస్తున్నప్పటికీ తగిన వైద్య సేవలు అందడం లేదని, ప్రసూతి కేసులను ఇతర ఆసుపత్రులకు పంపాల్సి వస్తోందని విమర్శించారు. ఆక్సిజన్ ప్లాంట్, గుండె పరీక్ష సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రక్తదాన కేంద్రం ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులు, తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమస్యలు పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు..

### టీయూడబ్ల్యూజే సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన బండారు యాదగిరి.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

### -జర్నలిస్టుల హక్కుల సాధనకై పోరాటం చేస్తా.
### - నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను .

సంగారెడ్డి ప్రతినిధి జులై 10( ప్రజా కలం):

టియుడబ్ల్యూజే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడిగా బండారు యాదగిరి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్ లో గురువారం జిల్లా మహాసభను నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం ఇతర ముఖ్య నేతలు ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బండారు యాదగిరి ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రుమాండ్ల అనిల్, ఉపాధ్యక్షులుగా శ్రీనాథ్ మతీన్,ఆర్ సత్యనారాయణ రెడ్డి,కిషోర్ , మల్లేశం, కోశాధికారిగా అన్వర్, జాయింట్ సెక్రటరీలుగా ఉల్లిగడ్డల శివకుమార్ , శ్రీనివాసరెడ్డి ,డి సుమన్, వెంకటేష్ ,ఎంఏ రవూఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విలాస్ విల్సన్ ,అంజయ్య ,ఉల్వాల రాజు, రఫీఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంగమేశ్వర్ ,హాసిల్, శివన్న జైన్,సత్తార్ ఖాన్ ,హబీబ్ ఉద్దీన్ ,ఆర్ విజయ రాజు, బాలయ్య, శ్రీనివాస్ ,సత్యం, ఇర్షాన్, ప్రభాకర్ వెంకటేశం, మాజిద్ అలీ, మహబూబ్ ఘోరీ, ముజాహిద్, అబ్దుల్ హై లను ఎన్నుకున్నారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షునిగా ఆసిఫ్, ఉపాధ్యక్షునిగా హెచ్ఎంటీవీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బసవేశ్వర్, కోశాధికారిగా శ్రీధర్ జైన్, జాయింట్ సెక్రటరీగా భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. చిన్న , మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడిగా సిద్దిక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జవాన్ ఈశ్వర్, కోశాధికారిగా లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడిగా నజీర్ ఎన్నికయ్యారు. అనంతరం బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని వారి హక్కుల సాధనకై ప్రభుత్వ పై పోరాటం చేసి హక్కులు సాధిస్తానని ఆయన అన్నారు.

# గణితమే పరిష్కార మార్గం

### -గణితంతో సమస్యలకు పరిష్కారం..



పటాన్‌చెరు, జూలై 10 (ప్రజా కలం) ప్రతినిధి : గణితశాస్త్రం ద్వారా క్లిష్ట సమస్యలకు సులభమైన పరిష్కారాలు కనుగొనవచ్చని ఐఐటీ బొంబాయి ఆచార్యుడు ప్రొఫెసర్ శివాజీ గణేష్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరాబాద్‌లో నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన గణిత పరిశోధనల ప్రాధాన్యాన్ని వివరించారు.

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత, గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పాక్షిక అవకలన సమీకరణాలు, వైవిధ్య విశ్లేషణ అంశంపై జరిగిన ఉపన్యాసంలో ప్రొఫెసర్ శివాజీ గణేష్ మాట్లాడుతూ, ఒక ఆలోచన, మూడు సమస్యలు, ఒక పద్ధతి" ద్వారా వేర్వేరు గణిత సమస్యలకు ఒకే విధానంలో పరిష్కారాలు చూపవచ్చన్నారు. ప్రత్యక్ష పద్ధతితో కనిష్ఠీకరణల ఉనికిని నిరూపించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాదవ్ గణేష్, ప్రొఫెసర్ బి.ఎం. నాయుడు, డాక్టర్ శివారెడ్డి శేరిల సమక్షంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ మోతెహర్ రెజా ప్రొఫెసర్ శివాజీ గణేష్‌ను సత్కరించారు. కార్యక్రమాన్ని డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కృష్ణ కుమ్మరి సమన్వయం చేశారు..

# పారిశ్రామిక వాడ లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలి...

### -200 కోట్లతో నిర్మించిన హాస్పిటల్ పట్ల నిర్లక్ష్యం ఎందుకు?
### -వైద్యశాఖ మంత్రి ఉన్న జిల్లాలో ఎందుకు ప్రారంభం కావడం లేదు..
### -ప్రారంభించే వరకు సిపిఎం పోరాటం.. -సిపిఎం నేత కే రాజయ్య డిమాండ్..

సంగారెడ్డి ప్రతినిధి జులై 10( ప్రజా కలం): సంగారెడ్డి జిల్లా లోని పారిశ్రామిక వాడ గల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ ఈ హాస్పిటల్కు నాలుగు సంవత్సరాలు క్రితం గత ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు, బిల్డింగు పూర్తయి సంవత్సరం పైన అవుతున్న ఎందుకు ప్రారంభించడం లేదని ఆయన ప్రశ్నించారు. 200 కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాన్ని కాలిగా పెట్టడం అంటే నిర్లక్ష్యం తప్ప వేరే కాదు కదా అని ఆయన అన్నారు. పటాన్చెరు అంటేనే మినీ భారతదేశం అనేది అందరికి తెలుసు, లక్షలాది మంది కార్మికులు ప్రజలు ఈ ప్రాంతంలో ఉన్నారని, పేదలు వైద్యశీ అందక చనిపోతున్నారని ఆయన అన్నారు. పటాన్చెరు అంటేనే పరిశ్రమల



ప్రాంతమని తెలుసు, సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిజి 54 మంది చనిపోతే శవాలను ఇక్కడే పెట్టారని ఆయన గుర్తు చేశారు, అనేక ప్రమాదాల జరుగుతే హైదరాబాదుకు తరలించడం జరుగుతుందని అన్నారు, అంతే కాకుండా ఈ ప్రాంతంలో జాతీయ రహదారి ఉందని అన్నారు, జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల వల్ల కూడా చనిపోతు న్నారని, కాలు చేతులు విరుగుతున్నా యని, గాయపడిన వారిని హైదరాబాద్ పంపుతున్నారని అన్నారు, అందుకే ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలని ఆయన అన్నారు, ఈ హాస్పిటల్ కోసం కూడా చాలా సంవత్సరాలు హైకోర్టు, సుప్రీంకోర్టులో కొట్లాడవలసి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. నిర్మాణం పూర్తయిన ఎందుకు ప్రారంభించడం లేదని అన్నారు, ఈ జిల్లా లో వైద్యశాఖ మంత్రి ఉన్నప్పటికీ కూడా ఎందుకు ప్రారంభంలో లేటవుతుంది అని ఆయన ప్రశ్నించారు, తక్షణమే ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రారంభించే దాకా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామని ఆయన అన్నారు.

# గజ్వేల్ చేనేత సహకార సంఘం ఎన్నికలు పూర్తి



గజ్వేల్, 10 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రవ్యాప్త సహకార ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ చేనేత సహకార సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ సంఘంలో మొత్తం 236 ఓట్లు ఉండగా, 211 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 13 ఓట్లను చెల్లని ఓట్లుగా అధికారులు పరిగణించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్నికల అధికారి చిన్నాల గౌతమ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మొత్తం 25 మంది నామినేషన్లు వేయగా, నలుగురి నామినేషన్లను ఉపసంహరించుకోవడం/తిరస్కరించడం జరిగిందన్నారు. చివరికి 18 మంది పురుషులు, ముగ్గురు మహిళలు కలిపి మొత్తం 21 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని తెలిపారు. మొత్తం 9 మంది డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల వివరాలను ఆయన అధికారికంగా ప్రకటించారు.విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు 1. అమృత మహిళా డైరెక్టర్(165), 2. స్వర్గం రాజేశంహాడైరెక్టర్(134), 3. ఎలగందుల రామచంద్రం డైరెక్టర్ (118), 4. గాడిపల్లి విజయకు డైరెక్టర్ (116), 5. గాడిపల్లి శ్రీనివాస్ డైరెక్టర్(113), 6. జిల్లా భాగ్యలక్ష్మి మహిళా డైరెక్టర్ (102), 7. వల్లందాస్ సత్యనారాయణహాహాడైరెక్టర్ (95), 8. దొంతుల ప్రసాద్ డైరెక్టర్ (87), 9. చెప్యాల మల్లేశం డైరెక్టర్ (86) రేపు ఉదయం చైర్మన్ ఎన్నిక, ఎన్నికైన డైరెక్టర్లందరూ రేపు (శనివారం) ఉదయం 9:00 గంటలకల్లా పట్టణంలోని చేనేత సహకార సంఘం కార్యాలయానికి చేరుకోవాలని అసిస్టెంట్ ఎన్నికల అధికారి కోరారు. అక్కడ డైరెక్టర్లందరితో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం... చైర్మన్, వైస్ చైర్మన్, సెక్రటరీ ఎన్నికల ప్రక్రియ ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ ఓట్ల లెక్కింపు మరియు ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారులు వి. శ్రీనివాస్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ పి. నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ఎడిఓ టి. అంజయ్య, బాలయ్య, పి.ఎ.సి.ఎస్ సెక్రటరీలు పాల్గొని ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### ప్రజల్లో చట్టాలు సైబర్ నేరాలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి
### కందుకూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా తరుణ్ జోషి

కందుకూరు, జులై 10, (ప్రజా కలం)

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ కందుకూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ స్టేషన్ భవనం, పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు రికార్డుల నిర్వహణను సమగ్రంగా



పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి పోలీసు ఉద్యోగి తన వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి కమిషనర్ పలు ముఖ్యమైన సూచనలు చేశారు.ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా వి(వి?సిబ్లె పోలీసింగ్ ) సమర్థవంతంగా విధులు నిర్వహించాలి,ప్రజల్లో చట్టాలు, సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ (యూ ఐ ) కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలి పోలీస్ స్టేషన్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు సీసీటీఎన్ఎస్ అప్లికేషన్ వినియోగాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలి సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు తక్షణ సేవలు అందించాలి. ఈ తనిఖీ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, మహేశ్వరం ఏసీపీ, ఎస్. జనకి రెడ్డి, కందుకూరు ఎస్‌హెచ్ఓ శ్రీ హెచ్. వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుంతలు పూడ్చి ట్రాఫిక్ సాఫీ..

### -గణపూర్ క్రాస్‌రోడ్‌లో రహదారి భద్రతకు మెరుగులు

పటాన్‌చెరు, జూలై 10 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు, శంకర్‌పల్లి ప్రధాన రహదారిపై గణపూర్ క్రాస్‌రోడ్ వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రహదారి మెరుగుదల పనులు చేపట్టారు. రహదారిపై ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం




కలగకుండా,వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలను అధికారులు అమలు చేశారు.ఈ సందర్భంగా రహదారికి ఒక వైపున పెరిగిన పొదలను పూర్తిగా తొలగించడంతో పాటు, రహదారిపై ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చారు. దీంతో మలుపుల వద్ద దృశ్యమానత మెరుగుపడి,ఎదురెదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించే పరిస్థితి ఏర్పడింది. అలాగే గుంతల కారణంగా తరచూ ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గి, ప్రమాదాల అవకాశాలు కూడా గణనీయంగా తగ్గనున్నాయని అధికారులు తెలిపారు. ఈ పనుల వల్ల రహదారిపై ప్రయాణించే వాహనదారులకు మరింత సౌకర్యం కలగడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా రాకపోకలు కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలు, వాహనదారులు ఈ చర్యలను అభినందిస్తూ, ఇలాంటి రహదారి నిర్వహణ పనులను నిరంతరం చేపట్టి రోడ్లను మరింత సురక్షితంగా ఉంచాలని కోరుతున్నారు..



# నర్వ పవన్ దాతృత్వం తో ప్రభుత్వ పాఠశాలకు రంగులు

కూకట్ పల్లి, జులై 10, ప్రజా కలం ప్రతినిధి:

గత కొన్ని ఏళ్లుగా రంగులు వెలిసిపోయి వెలవెల బోయిన పాఠశాల పరిస్థితిని చూసిన దాత నర్వ పవన్ కుమార్ చలించిపోయి తన స్వంత ఖర్చులతో పాఠశాల భవనానికి, పాఠశాల ప్రాంగణానికి రంగులు వేయించారు. కేపీహెచ్‌బీ కాలనీ మూడవ ఫేజ్ భువన విజయం గ్రౌండ్స్ సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం, పాఠశాల గదులుహొసరికొత్త పెయింటింగ్‌తో నేడు నూతన శోభను సంతరించుకుంది. ప్రభుత్వ పాఠశాలను తన సొంత ఖర్చులతో నర్వ పవన్ కుమార్ రంగులు వేయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ రంగులు వెలిసిపోయిహొ వెలవెలబోతున్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని చూసిన దాత నర్వ పవన్ కుమార్ ముందుకు వచ్చి పెయింటింగ్ వేయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా మారిన తరగతి గదులను చూసి పిల్లలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మా విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, వారికి ఇంతటి చక్కని వాతావరణాన్ని బహుమతిగా ఇచ్చిన నర్వ పవన్ కుమార్ కు పాఠశాల తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్ననన్నారు.

# బిజెపి ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా వల్లీ నాథ్

కూకట్ పల్లి, జులై 10, ప్రజా కలం ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా మరియు మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఇంచార్జి గా నియమితులైన వల్లీ నాథ్ తోలేటి. బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు ఎన్ రామచంద్రరావు, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నవర్జుల సూర్య ప్రకాష్ మరియు రాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ వల్లీ నాథ్ కు ఎండోమెంట్ సెల్ లో రెండవ సారి



బాధ్యతలు అప్పగించడం జరిగింది. తన నియామక పత్రాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చేతుల మీదుగా అందుకున్న వల్లీ నాథ్ తోలేటి మాట్లాడుతూ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కమిటీ లో రొండవ సారి బాధ్యతలు ఇచ్చిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నవర్జుల సూర్య ప్రకాష్ మరియు రాష్ట్ర కో-కన్వీనర్ శ్రీ నిరంజన్ దేశాయ్ కి తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి , మిత్రులకు, సభ్యులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ ఎండోమెంట్ సెల్ కార్యక్రమాలు, ఆలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల నిర్వహణ, దేవా దాయ శాఖకు సంబంధించి ప్రజాసమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లడం, పార్టీ చేపట్టే ధార్మిక కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి పార్టీ ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు.

# చిన్నారుల విద్యా ప్రయాణానికి తొలి అడుగు.. ఘనంగా అక్షరాభ్యాసం

దుబ్బాక ప్రజాకలం జూలై 10.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని ఎంపీయూపీఎస్ కొత్తపల్లి పాఠశాలలో నూతన చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాస స్వీకార మహోత్సవాన్ని పాఠశాల ప్రాంగణంలో వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు.



కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ఎక్కాల శ్యామల-మల్లేశం, ఉపసర్పంచ్ కాళ్ల స్వామి, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి నాగరాజు, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 30 మంది చిన్నారులకు అక్షరాభ్యాస స్వీకారం నిర్వహించి విద్యాభ్యాసంలో తొలి అడుగు వేయించారు. చిన్నారులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - 11వ వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్



గజ్వేల్: 10 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో శుక్రవారం రోజున 'శానిటేషన్ డ్రై డే - ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్ వార్డులో పర్యటించి, సానిటేషన్ డ్రైడే ప్రజల ఆరోగ్య మరియు పరిశుభ్రతమైన పరిసరాల కోసం ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పాడైపోయిన ప్లాస్టిక్ డ్రమ్ములు, పాత సామాన్లు, టైర్లు, కూలర్ల వంటి వాటిలో వర్షపు నీరు చేరకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలాగే, పారిశుధ్యం మరియు దోమల నివారణపై వార్డు వ్యాప్తంగా ప్రజలకు మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నిఖిల్ మరియు లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ స్వామి వార్డు జవాన్ బాలు వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మహేశ్వరం నియోజకవర్గంలో వందల సంఖ్యలో హిందూ అమ్మాయిల గల్లంతు కేసులు

## -ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ రోహింగ్యాల అంశాలపై సిపి సజ్జనర్ గారికి వినతిపత్రం అందజేసిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

## -మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి శ్రీరాములు అందెల



మహేశ్వరం, జులై 10,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో సర్ ప్రక్రియ అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు నియోజకవర్గ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ అమ్మాయిల గల్లంత కేసుల అంశాలపై రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిరంజన్ యాదవ్ తో కలిసి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు హైదరాబాద్ సిపి సజ్జనర్ ని బంజారాహిల్స్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సమస్యాత్మక బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా బీఎల్ఓలు, బీఎల్ఏలకు తగిన భద్రత కల్పించి ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల స్థావరాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని సీపీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ యువతుల గల్లంతుకు సంబంధించి కేసులు నమోదయ్యాయని, ఈ కేసులపై వేగవంతమైన మరియు సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని సీపీని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# శవాసనంతో బిస్లరీ కార్మికుల పోరు..

## -శవాసనంతో బిస్లరీ కార్మికుల ఆందోళన.. 30వ రోజుకు చేరిన సమ్మె..



పటాన్‌చేరు,జులై10 (ప్రజా కలం) ప్రతినిధి

ఉద్యోగాల నుంచి తొలగించిన కార్మికులను బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరీ యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిస్లరీ కార్మికులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు. సమ్మె 30వ రోజుకు చేరుకున్న సందర్భంగా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ పరిశ్రమ ఎదుట కార్మికులు శవాసనం వేసి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు,బిస్లరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అతిమేల మానిక్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను పూర్తిగా విస్మరించిన యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తొలగించిన కార్మికులను బేషరతుగా విధుల్లోకి తీసుకుని,వెంటనే వేతన ఒప్పందం అమలు చేసి,కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది నెలలుగా జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు, గత 30 రోజులుగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమ్మె కొనసాగిస్తున్నారని తెలిపారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మా హక్కుల కోసం ప్రాణాలకు తెగించి అయినా పోరాడుతామని కార్మికులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రాజు, బిస్లరీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, నవీన్, అజయ్, ప్రవీణ్, సతీష్ పాల్గొన్నారు..

# ఉప్పర్‌పల్లిలో ఘనంగా స్వామివార్ల తృతీయ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జులై 10, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ డివిజన్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి (పిల్లర్ నెం. 175 బస్‌స్టాప్ దగ్గర) లో గల శ్రీ సాయిబాబ మందిరంలో శ్రీ గణపతి స్వామి, శ్రీ సాయినాథ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల తృతీయ (3వ) వార్షికోత్సవ వేడుకలు ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పర్‌పల్లికి చెందిన శ్రీ వీరాంజనేయ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయబడ్డాయి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.







# కాంగ్రెస్--బీఆర్ఎస్ కుట్రలు ఫలించవు

## - తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే

## - బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, జూలై 10, (ప్రజా కలం).

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని రాజకీయ కుట్రలు పన్నినా తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకోలేవని బీజేపీ రాష్ట్ర సహకార విభాగం కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అప్పులు, ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ప్రజల విశ్వాసం బీజేపీపైనే ఉందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాలం చెల్లిందని కోలన్ శంకర్ రెడ్డి అన్నారు.

# టిపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని శాలువాతో సన్మానించిన రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లి శ్రీధర్

మహేశ్వరం, జులై 10,(ప్రజా కలం)

డిల్లి శ్రీధర్‌కి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పదవి వచ్చిన సందర్భంగా



కృతజ్ఞతగా రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లి శ్రీధర్ తెలంగాణ టిపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2028 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధ్యధిక స్థానాలలో గెలవడమే లక్ష్యంగా పని చెయ్యాలని రంగారెడ్డి జిల్లా లో పార్టీ బలోపేతం చెయ్యాలని సూచించడం జరిగింది. ఈ పదవి రావడానికి కారణమైన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి కి జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భారత ఒలంపిక్ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ పి.టి.ఉష కు స్వాగతం పలికిన తెలంగాణ ఓలంపిక్స్ వర్కింగ్ ప్రసిడెంట్ రవి నాయక్

మహేశ్వరం, జులై 10,(ప్రజా కలం)

తెలంగాణ రాష్టంలో ఏర్పాటు కాబోతున్న యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా హైదరాబాద్ చేరుకున్న భారత ఒలంపిక్ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ పి.టి.ఉష ని తెలంగాణ ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ఎస్సార్ ప్రేమ్ రాజ్ ,ప్రధాన కార్యదర్శి బాబురావు, మాజీ కోశాధికారి కే మహేశ్వర్ తో కలిసి తెలంగాణ ఓలంపిక్స్ వర్కింగ్ ప్రసిడెంట్ రవిరామ్ శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ ఒలంపిక్ సంఘం తెలంగాణ క్రీడా సమాజం తరఫున ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పి టి ఉషా తో కలిసి తెలంగాణ లో కట్టబెయే స్పోర్ట్స్ యూనివర్సిటీ కు సహకరించాలని కోరారు. హైదరాబాద్ చేరుకున్న భారత ఒలంపిక్ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ పి.టి.ఉష తో తెలంగాణ ఓలంపిక్స్ వర్కింగ్ ప్రసిడెంట్ రవిరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐఆర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జులై 10, (ప్రజా కలం)

ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సు కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇమిగ్రేషన్ ఫారాలు, ఓటరు జాబితా ప్రక్రియ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి దశను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐచ్చితం శ్రీధర్, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి , జిల్లేల కృష్ణారెడ్డి, మురుకుంట్ల అరవింద్, అర్కల భూపాల్ రెడ్డి, నాగేష్, అర్కల కామేష్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతి నిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గాయత్రి నగర్ గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జులై 10, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ గాయత్రి నగర్‌లో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించి



పరిశీలించారు. 2023 సంవత్సరంలో రూ. 98 లక్షల నిధులతో ఈ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేయగా, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు నేటికీ పూర్తికాక అసంపూర్తిగా మిగిలిపోయాయి. త్వరలో గ్రంథాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , గ్రంథాలయ ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ కార్యదర్శిని పిలిపించి, గ్రంథాలయానికి అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, కంప్యూటర్లు, విద్యుత్, తాగునీరు, పరిశుభ్రతతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన ఏర్పాట్లు పూర్తయిన వెంటనే గ్రంథాలయాన్ని ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, శ్రీను నాయక్, బాల్రాజ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ముంబైలో కాక్రోచ్ల నిరసన, అరెస్టు, విడుదల.

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 10:

ఎన్.టి.ఏ, విద్యార్థి వ్యతిరేక విద్యా విధానాల వల్ల జరిగిన అమాయక 22పిల్లల సంస్థాగత హత్యలకు వ్యతిరేకంగా ముంబై లేచింది. పలు ప్రగతిశీల సంస్థలతో ఏర్పడిన ముంబై ఏగెన్స్ట్ సప్రెషన్ ఆఫ్ స్టూడెంట్స్ (మాస్) ఆధ్వర్యంలో శుక్రవారం ముంబై యూనివర్సిటీ కలినా క్యాంపస్ గేట్ వద్ద నిరసన నిర్వహించారు. ప్రదర్శనలో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, ఎన్.టి.ఏ, ఎన్.ఇ.పి-2020రద్దు చేయాలి, కెజి నుంచి పిజి వరకు అందరికీ ఉచిత, సమాన, నాణ్యమైన శాస్త్రీయ విద్య కావాలి, విద్య కోసం కేంద్ర బడ్జెట్‌లో 10% కేటాయించాలి, విద్యార్థుల ఆత్మహత్యలపై పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి, బాధిత కుటుంబాలకు సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టాలి, మహారాష్ట్రంతటా పాఠశాలల విలీనాలను రద్దు చేయాలంటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. క్యాంపస్ వద్ద ఆందోళన కారులను ముంబై పోలీసులు చుట్టుముట్టి, ఆడ విద్యార్థులతో సహా నిర్బంధించారు. ఏఐఎస్ఎఫ్, సత్యశోధక్, దిశా, ఆమ్చీ పఢాయి ఆమ్చీ లడాయి, ఎస్ఎఫ్ఐ వంటి సంస్థలకు చెందిన 12మంది విద్యార్థులను అరెస్ట్ చేశారు. ఈ బెదిరింపులకు లొంగకుండా, అరెస్టైన పిల్లలు బి.కె.సి పోలీస్ స్టేషన్ లోపల నిరసన తెల్పారు. విడుదల అనంతరం స్టేషన్ బయట అనేక స్టూడెంట్స్ వారికి సంఘీభావం తెల్పారు. నిరసనలో అమీర్ ఖాజీ (ఏఐఎస్ఎఫ్), స్వస్తిక్ చౌవాన్, గౌరవ్ ఖైరె, నివృత్తి, తేజస్, రక్షందా (దిశ), లత, సోహం, రాహుల్, తర్బెజ్, సిద్ధార్థ్ పాల్గొన్నారు.




# పుస్తకాలు పట్టాల్సిన చేతులతో చీపురు



## కూలీలుగా మారిన విద్యార్థులు

భుదాన్ పోచంపల్లి
జులై 10 ( ప్రజా కలం )

విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులను కూలీలుగా మారుస్తున్న ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భుధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెలుగులోకి వచ్చింది. పుస్తకాలు పట్టాల్సిన చేతిలో చీపురు కట్టలు పట్టాల్సిన అవసరం వచ్చింది. విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన గురువు విద్యార్థులను కూలీలుగా వాడుకుంటున్నారు. ఇక్కడ పని చేయాల్సిన ఆయాలు ఉన్నారా లేరా, విద్యార్థులచే వాటర్ ట్యాంక్, టాయిలెట్స్ శుభ్రం చేయించిన ఘటన పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలలో ఉదయం ప్రార్థన ముగిసిన తర్వాత 9,10వ తరగతివిద్యార్థులచే వెట్టి చాకిరి చేపించారు. ఇంతకుముందు ఎన్నిసార్లు ఇలా చెప్పించారు అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పిల్లలను చదువుకోడానికి పంపిస్తే వెట్టి చాకిరి చేపిస్తున్న ఉపాధ్యాయులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సద్గురు విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు మండిపడ్డారు.

# జర్నలిస్టులకు ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జర్నలిస్టులకు ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పాసుల సౌకర్యం కల్పించాలని పిలుపులో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులకు వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్న జర్నలిస్టులకు బస్సు పాసులు



ఇస్తే నష్టం లేదని తెలిపారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు మంచి పరిణామమే అన్నారు.

గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు మాట్లాడుతూ... జర్నలిస్టులకు మోయలేని భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈచార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు స్థానికంగా ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడంతో వారిపై ప్రయాణ చార్జీల భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మా కొద్దిమంది జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, నాయకులు ఇ.మంజుల, వంగరి రమేష్, కోటేశ్వరరావు, రమేష్, శ్యామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి

## గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ల పంపిణీ..

హైద్రాబాద్ జూలై 10(ప్రజాకలం న్యూస్)

26 ఏప్రిల్ 2026న హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన భారీ కరాటే ప్రదర్శనలో భాగంగా 1,212 మంది విద్యార్థులు కలిసి 30 నిమిషాల పాటు నిరవధికంగా బేసిక్ కరాటే కటాను ప్రదర్శించి,ఇంతకు ముందు 875 మంది సభ్యులతో నమోదైన ప్రపంచ రికార్డును అధిగమించి కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డును సృష్టించారు. ఈ ప్రపంచ రికార్డు సాధనలో పాల్గొన్న జివిఆర్ కరాటే అకాడమీ గ్లాడియేటర్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులకు గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జివిఆర్ కరాటే అకాడమీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు వాలి చంద్రశేఖర్,పాలోజి సాయిరాజ్,అవిగ్న




వెంకట్ రెడ్డి,వాలి విఘ్నేష్, ముంజా వర్ణిక,అలంకి అవ్యుక్త్,సాన్విరెడ్డి, యెడిశెట్టి సాత్విక్ సాయి ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డీసీపీ గిరిరాజు హాజరుకాగా, అతిథిగా ప్రభుత్వ శారీరక విద్య కళాశాల, దోమలగూడ ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిరాజు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ ప్రపంచ రికార్డు గొప్ప విజయమని కొనియాడారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ చిన్నారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఎ. బాలరాజు మాట్లాడుతూ 30 నిమిషాల పాటు నిరవధికంగా బేసిక్ కరాటే కటాను ప్రదర్శించడం చిన్న విషయం కాదని, ఇందుకు విద్యార్థులు ప్రదర్శించిన శారీరక దృఢత్వం,ఏకాగ్రత పట్టుదల ప్రశంసనీయమని అన్నారు. గత ప్రపంచ రికార్డును అధిగమించి కొత్త చరిత్ర సృష్టించిన విద్యార్థులు,కోచ్‌లు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి, గ్లాడియేటర్ ఫౌండర్ ప్రవీణ్ చారి , అకాడమీ బ్లాక్ బెల్ట్ అమృతరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

హైద్రాబాద్ జూలై 10(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా జూలై 10న హైద్రాబాద్ జిల్లా మలక్పేట్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగిందని ఏఐఎస్ఎఫ్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్,చైతన్య యాదవ్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి నవీన్,ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు, నెర్లకంటి శ్రీకాంత్, బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓలు, డీఈఓలు,లెక్చరర్లు తదితర విద్యాశాఖ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యకు తగిన నిధులు కేటాయించి, మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక మహిళా సంఘాల ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల




ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజులను నియంత్రించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. విద్యార్థుల హక్కులను కాపాడే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఈ బంద్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంటూ, మలక్పేట్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలాలు బంద్ విజయవంతం జరిగింది. విద్యార్థులకు తల్లిదండ్రులకు వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జోసెఫ్ భాను, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా నాయకులు సుమన్ (శీబ) రామ్ చరణ్,కరుణాకర్,కిషోర్,నాగరాజు పిడిఎస్ యు తదితరులు పాల్గొన్నారు.

**LOST DOCUMENT**

I, Mamillapalli Satya Savarkar, S/o. Mamillapalli Yedukondala Venkata Subbarao, have lost the original Land Title Deed bearing Document No. 11486/2008, Sy. No. 148, 149, Plot No. 97, Extent 448 Sq. Yds, registered at SRO Sangareddy. Despite diligent search, the document could not be traced.

If anyone finds or has any claim regarding the above document, they are requested to contact me. Contact Number: 7794022222

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -124 కోట్లతో సంగెం- ధర్మారెడ్డి కాలువకు పునర్జీవం
## -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ జూలై 10 ప్రజాకలం:రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.వలిగొండ మండలంలోని సంగెం, ధర్మారెడ్డిపల్లి,గోకారం గ్రామాలలో రూ.124 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పనుల పురోగతి,నాణ్యత,కాలువ వెడల్పు,లోతు,నీటి ప్రవాహానికి చేపట్టిన ఏర్పాట్లు, కాలువకు ఆనుకుని నిర్మిస్తున్న దారి,తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ధర్మారెడ్డి పల్లి కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని అన్నారు.కాలువలో రాళ్లు, మట్టి,పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయి రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.అంతేకాకుండా కాలువ పక్కన ఉన్న దారి కూడా పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు, రైతులు నడిచి వెళ్లడానికే ఇబ్బందిగా ఉండేదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ.124 కోట్ల భారీ నిధులను మంజూరు చేసి ధర్మారెడ్డి కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిందన్నారు. కాలువతో పాటు పక్కనే ఉన్న రహదారిని కూడా అభివృద్ధి చేయడం వల్ల గతంలో నడవడానికి కూడా వీలులేని పరిస్థితి నుంచి నేడు వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా సంగెం బ్రిడ్జి మంజూరు కావడం ఈ ప్రాంత అభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తోందని అన్నారు.ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులు పూర్తికావడంతో సంగెం, ధర్మారెడ్డిపల్లి,గోకారం, వర్కట్‌పల్లి,గ్రామాల రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ కాలువ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయోత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నెల 17వ తేదీన ధర్మారెడ్డి కాలువలో నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటల సాగును మరింత విస్తరించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు.పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, మిగిలిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం
## -వలిగొండ వామపక్ష విద్యార్థి సంఘాలు

వలిగొండ జూలై 10 ప్రజాకలం:వలిగొండ మండల వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా బంద్ లో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వెంటనే రెండు జతల యూనిఫార్మ్‌లను అందించాలని,సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించి,తాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్, పడకలు,బెడ్‌షీట్లు,దుస్తులు తదితర అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలోని 27 వేల పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి (ఎంఈఓ) పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని,రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు సరిపడా బస్సు సౌకర్యాలు కల్పించి,అన్ని విద్యాసంస్థల వద్ద ఎక్స్‌ప్రెస్,ఆర్డినరీ బస్సులు నిలిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయి, సల్మాన్,చంద్ర,రోహన్,శివ, సాయి,కార్తీక్,ప్రణీత్,ఏసోఫ్, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్యగిరి,కనక బోయిన నందు,ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కన్నెబోయిన శివ,సాయి,కనక బోయిన జస్వంత్,కూర అక్షయ్,ఆవుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

## జలమండలి ఈడికి...
## అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ నివాసితుల వినతి

ఉప్పల్ జూలై 10 (ప్రజాకలం న్యూస్) ఉప్పల్ సాయిబాబా కాలనీలో గల అర్జున్ హైట్స్ లో తాగునీరు లేక గత నాలుగు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైద్రాబాద్ జలమండలి ( హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి )ఈడి ఎస్. పంకజం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ హైట్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మండవ శ్రీశైలం మాట్లాడుతూ తమ అపార్ట్మెంట్ కు కుళాయి కలెక్షన్ కోసం సుమారు 5 లక్షల రూపాయలు చెల్లించామని, గతంలో మున్సిపల్ జలమండలి అధికారులు తూతూ మంత్రంగా కనెక్షన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఆనాటి నుంచి నేటి వరకు తాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఒక కుటుంబానికి నెలకు రావలసిన 20000 లీటర్ల తాగునీరు 20 ఫ్యామిలీ లకు సుమారు 4లక్షల లీటర్లు రావాల్సి ఉండగా నెలకు 50 వేల నుండి లక్ష లీటర్ల తాగునీరు రావడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు.గతీ.. ఈ సమస్య వర్షాకాలం, చలికాలంలో సైతం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న విషయము వాస్తవమే.కాబట్టి.. కనీసం మాకు వర్షాకాలం చలికాలంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంటుందని, మాకు సపరేటు పైపులైను వేసినప్పటికీ అట్టి పైపులను సంబంధిత జలమండలి అధికారులు సక్రమంగా వేయకపోవడం,జెడ్ ఆకారంలో పైపులను వంకరగా వేయడం.. ప్రస్తుతం ఉన్న పైపులైనుపై ఇతరులకు కనెక్షన్ ఇవ్వడంతో తమకు తాగునీరు తక్కువగా వస్తుందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా పైపులను వేసి తమకు నీటి కొరతను తీర్చాలని ఆయన కోరారు. ఈ విషయమై గతంలో సంబంధిత కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కి, జీఎం సంతోష్ కుమార్కు, డీజీఎం కు,ఏఈకి పలుమార్లు వినతి పత్రాలు అందజేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జనరల్ సెక్రెటరీ రణధీర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీధర్, కమిటి సభ్యులు సంతోష్, రమణ, విశాల్, కాసెట్టి సుధాకర్, ఈశ్వర్,నవీన్ లు, శ్రీనివాస్, సునీల్, మహిళా సభ్యురాలు మండవ సత్యలక్ష్మి, స్రవంతి, విద్య తదితరులు పాల్గొన్నారు.



